సంపుటం 11 నెం. 84 రిజిస్టర్ నెం. 45 శకం 1926

గోలకొండపత్రిక

28-5-58 హైదరాబాదు బుధవారం
సంపాదకుడు: ఎస్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.
4 పేజీలు 7 నయాపైసలు

NEWS PAPER RECORDS FILE COPY
100574

రైళ్ళకు నీటి కొరత

కటక్, మే 27 ఆగ్నేయ రైల్వేలోని ఖుర్దా- విశాఖపట్నం సెక్షన్ లో నీటికొరత వలన అనేకరైళ్ళ రాకపోకలకు అవరోధం కల్గినది. ఖుర్దానుండి శ్రీకాకుళం వరకూ నీటికొరత తీవ్రంగా ఏర్పడింది. ప్రస్తుతం కటక్ నుండి పెట్రోలు వేగన్లలో నీరు తెచ్చి కలుఫా రఘూట్ బాలుగాన్ వాటరింగ్ స్టేషన్లలో నింపుతున్నారు. అవి ప్యాసింజర్ బండ్లు, గూడ్సుబండ్లకు నీటిని సరఫరా చేస్తున్నవి.

బెంగాలులో 116 డిగ్రీల ఉష్ణోగ్రత

కలకత్తా, మే 27

కలకత్తాలో నేడు ఎన్నడూ లేనంతగా వేడి గాల్పులు వీచినవి. ఉష్ణోగ్రత 110 డిగ్రీల ఫారన్ హీట్ ఉంది. చాల మంది ప్రజలు పగలు యిండ్లు కదలిరాలేదు. గత రెండు రోజులలో వడదెబ్బకు నలుగురు చని పోయారు. బెర్హంపూర్ జిల్లాలో ఉష్ణోగ్రత 114 డిగ్రీలున్నది. బుర్ద్వాన్ లో ఉష్ణోగ్రత 116 డిగ్రీలున్నది.

సిలోన్ అంతటా అత్యవసర పరిస్థితి ప్రకటన

పోలీస్ కాల్పులకు 18 గురిమృతి

తమిళ ఫెడరల్ పార్టీ, సింహళ జాతిక విముక్త పెరమున సంస్థల నిషేధం

ఉభయభాషా వర్గాలమధ్య కొట్లాటల వలన పరిస్థితి

కొలంబో, మే 27

భాషా సమస్యపై రెండు రోజుల దుండగ చర్యల ఫలితంగా నేడు సిలోన్ లో అత్యవసర పరిస్థితి ప్రకటించబడింది. ఉద్రిక్త ప్రజానీకాన్ని చెదరగొట్టడానికి పోలీసులు నేడు అనేకసార్లు కాల్పులు జరిపారు. ఇంతవరకూ కొట్లాటలలో 18 మంది చనిపోయారు.

సిలోన్ లోని రెండు మత తత్వం గల రాజకీయ పార్టీలు నిషేధించబడినవి. పత్రికల వార్తలను సెన్సార్ చేస్తున్నారు.

అధికారులు పరిస్థితినిసమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు.

కొలంబోలో తగుల బెట్టబడిన అనేక పావులనుండి యింకా పొగవస్తుందున మొత్తం సింహళ ద్వీపమంతా అత్యవసరస్థితి ఉన్నట్లు ప్రకటించ బడింది.

హింసా ప్రవృత్తిని నిలిపి వేయాలని పోలీసులు, సైన్యం గత రాత్రి అంతా చాల ప్రయత్నించారు. సిలోన్ కు ఉత్తరాన, తూర్పు నగల రాష్ట్రాలలో సింహళ, తమిళభాషా వర్గాలమధ్య ఈ కొట్లాటలు ప్రారంభమైనవి.

ప్రభుత్వం తమిళ ప్రజల ఫెడరల్ పార్టీనీ, సింహళ ప్రజలు యిటీవల నెలకొల్పిన జాతిక విముక్త పెరమున సంస్థను నిషేధించినది.

అనేకమంది తమిళుల్ని వారి పావులనుండి లాగికొట్టినట్లు చూసిన వారు చెబుతున్నారు, నష్టపడిన వారంతా తమిళులే. నిన్నటి కొట్లాటలకు కర్ఫ్యూ విధించబడింది. అయినా లూటీలు, నడివీధులలో కొట్లాటలు, దౌర్జన్య చర్యలు కొనసాగినవి.

అత్యవసరస్థితి ప్రకటన అనంతరం నేటి రాత్రినుండి కొలంబో లో క్రమంగా సహజస్థితికి వస్తున్నది. నేటి మధ్యాహ్నమే కొన్ని కొట్లాటలు జరిగినవి.

సిలోన్ లోని తమిళుల అవస్థపట్ల సానుభూతిని చూపుతూ మద్రాసులోని ద్రావిడ మున్నేత్రకగఱం టెలిగ్రాంలు పంపినది.

భార్య హత్యానేరంలో శిక్ష తగ్గింపు

హైద్రాబాద్, మే 27

భార్య హత్యానేరానికి కడపజిల్లా సెషన్స్ జడ్జిచే మరణశిక్ష విధించబడిన అంకాల నారాయణ అనుఅతనిపై శిక్షను హైకోర్టు నేడు 7 సంవత్సరాల కైదుశిక్షకు తగ్గించినది.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం అంకాలనారాయణ కోబూరు గ్రామములో తనభార్య లింగమ్మతో జాటు అత్తవారింట్లోఉండేవాడు. వివాహమై 9 సంవత్సరాలయినది. ఒక కుమార్తె కూడ ఉన్నది. మళ్ళీ భార్యగర్భాన్ని ధరించినది. 1957 సెప్టెంబర్ 21 వ తేదీన ముద్దాయి గొడ్డలితో భార్య నెత్తిపైకొట్టి చంపి కూతురును తీసుకొని వెళ్ళిపోయాడు. ఆతరువాత అయన మామవచ్చిచూస్తే కూతురు పడిచనిపోయిఉంది. ఆ క్రితం రాత్రి భార్య సంప్రయోగానికి సమ్మతించలేదని, అదిగాక భార్య శీలాన్ని అతడు శంకించాడనీ చెప్పబడుతున్నది. భార్య ఆరోగ్యాన్ని లెక్కచేయక పోవడంపై అతనిని అత్తగారు గూడ మందలించినదట.

మహాకోసలలో ప్రాథమిక పాఠశాలలు

వర్తమాన సంవత్సరంలో నాల్గువందల స్థాపనకు నిర్ణయం

భోపాల్, మే 27

మహాకోసల ప్రాంతంలోవర్తమాన సంవత్సరమందు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నాల్గువందల ప్రాథమిక పాఠశాలల నెలకొల్పగలదు. 1962 ఆఖరు వరకు రాష్ట్రమంతటా ఉచిత నిర్బంధ ప్రాథమిక నిర్బంధ విద్యను అమలుపరచ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని అనుసరించి ఈ పాఠశాలలు నెలకొల్ప బడుచున్నవి.

గత విద్యా సంవత్సరంలో మహాకోసలలో 14వందల ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పబడినవి. అయిదువందలు అంతకుపైబడి జనాభాగల ప్రతి గ్రామంలో పాఠశాల నెలకొల్ప బడినది.

ప్రభుత్వోద్యోగుల హాస్టల్సు మూసివేత

జూన్ మాసాంతానికి వారికి ప్రత్యేకంగా యిండ్ల కేటాయింపు

హైద్రాబాద్, మే 27

1956 నవంబర్ లో ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంగా రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేయబడిన 30 ప్రభుత్వ హాస్టల్సు జూన్ మాసాంతానికి మూసివేయబడుతాయి.

గుంటూరు, కర్నూలు మున్నగు చోట్లనుండి హైద్రాబాద్ కు తరలి వచ్చిన గజిటెడ్, నాన్ గజిటెడ్ ఉద్యోగులకు ఈ హాస్టల్సు ఏర్పాటు చేయబడినవి. ఆ తరువాత ఆ ఉద్యోగులకు వేరే యిండ్లు యివ్వబడుతున్నవి. ప్రస్తుతం ఆ హాస్టల్సుసంఖ్య ఆరు మాత్రమే అందు 270 మంది ఎన్. జి. ఓ. లున్నారు. ఈ హాస్టల్సు నిర్వహణలో ప్రభుత్వానికి చాల ఖర్చవుతున్నది.

కర్నూలునుండి విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీర్ కార్యాలయాన్ని హైద్రాబాద్ నగరానికి తరలిస్తున్నందున అందులో పనిచేసే 13 గురు గజిటెడ్, 170 మంది నాన్ గజిటెడ్ ఉద్యోగులకు వసతి కల్పించే అంశాన్ని అకామడేషన్ ఆఫీసర్ పరిశీలిస్తున్నారు.

రాజమండ్రి వెండి బంగారు వర్తకుల హర్తాళ్

ఇద్దరు వ్యాపారుల్ని అరెస్టు చేయడంకు నిరసనగా

రాజమండ్రి, మే 27

శ్రీ సుబ్బారావు, ఎం. వెంకటశేషయ్య అనే యిద్దరు వ్యాపారుల్ని మే 24వ తేదీరాత్రి ఐ. పి. సి. 379 సెక్షన్ క్రింద అరెస్టు చేసినందుకు నిరసనగా రాజమండ్రిలోని సుమారు 50 మంది వెండి, బంగారు వర్తకులు నిన్న తమ పాపులు మూసివేసి సమ్మె చేశారు.

భద్రాచలంలో అధికోష్ణోగ్రత

వడదెబ్బకు ఒక స్త్రీమృతి

భద్రాచలం, మే 27

శ్రీరామాలయంగల భద్రాచలములో ఉష్ణోగ్రత 48 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకూ ఉంది. మొత్తం ఆంధ్రప్రదేశ్ లో మరెక్కడా యింత ఉష్ణోగ్రత లేదు. ఉదయం నుండి రాత్రి 11 గంటలవరకూ వేడిగాల్పులువీస్తున్నవి. గుంటూరు నుండి యాత్రికు వచ్చిన ఒక స్త్రీ వడదెబ్బకు మరణించినది.

(యు.పి.ఐ.)

ప్రధానిపక్షం ఘనవిజయం

ఇటలీ ఎన్నికలలో

రోం, మే 27

ప్రధాని అడోన్ తోలి క్రిస్టియన్ డెమ్రక్ట్స్ మొత్తం ఓట్లలో 41.2 శాతాన్ని పొంది విజయాన్ని సాధించారు. కమ్యూనిస్టులకు 21.8 శాతం ఓట్లు వచ్చినవి. సోషలిస్టులకు 14.1 శాతం ఓట్లువచ్చినవి.

మొత్తం సెనేట్ లోని 246 స్థానాలలో క్రిస్టియన్ డెమాక్రట్లకు 122 సీట్లువచ్చినవి. (మరికొన్ని వివరాలు 4 వ పేజీలో.)

రైతు సంఘానికి రాజీనామా

హైద్రాబాద్, మే 27

కమ్యూనిస్టుల రైతు సంఘానికి ఇబ్రాహింపట్నం తాలూకా పులిమామిడి గ్రామానికిచెందిన శ్రీ గోపాలదాస్ నారాయణ రాజీనామా యిస్తూ రైతు సంఘ నాయకులు దౌర్జన్య పద్ధతుల నవలంబిస్తున్నారనీ, వాటివలన ప్రజల జీవితానికి చాల ప్రమాదకరంగా ఉన్నదనీ పేర్కొన్నారు.

మృత దేహాలపైనే కమ్యూనిస్టుల పాలన

ఈ దేశంలోవారు అధికారాన్ని ఎన్నటికీ నిలుపుకోలేరని అశోకమెహతా ఉద్ఘాటన

ప్రజాసోషలిస్టు పార్టీలో యిక చీలికలు ఉండవు

పూనా, 27

కమ్యూనిస్టులు ఈ దేశంలో మృత దేహాలపై పరిపాలన సాగించగలరేమో గాని సజీవంగా ఉన్న ప్రజలపై వారు పరిపాలన సాగించలేరనీ, ఈ దేశం ఎన్నడూ కమ్యూనిజానికి లొంగదనీ శ్రీ అశోకమెహతా నేడు ప్రజా సోషలిస్టు పార్టీ మహాసభలో ప్రకటించారు.

కమ్యూనిస్టులు అధికారంలోకివస్తే వ్యక్తి స్వేచ్ఛ అంతరిస్తుందనీ,యిప్పుడు కేరళలో ఉన్నది పూర్తి కమ్యూనిజం కాదనీ ఆయనన్నారు. దేశంలోని సోషలిస్టు వర్గాలు-ముఖ్యంగా ప్రజా సోషలిస్టు పార్టీ అధికారంలోకివస్తే కమ్యూనిజం నిరోధానికి తీవ్ర సమరం సాగించవలసి ఉంటుందన్నారు.

పి. ఎస్. పి. అలా చేయడానికి 10 లేక 20 ఏండ్లు పట్టవచ్చు. అయితే ఈ కృషిని మాత్రం పార్టీ విరమించుకోదు. చివరకువిజయాన్ని సాధిస్తుంది.

"మన కర్తవ్యం" అనే అధికార తీర్మానాన్ని నేటి సాయింత్రం సమావేశంలో ప్రతిపాదిస్తూ శ్రీ మెహతా ప్రజా సోషలిస్టు పార్టీలో యిక చీలికలు ఉండవన్నారు. ఢిల్లీనేట్లందరూ హర్షధ్వానాలు చేశారు.

మహాసభ ఉదయం సమావేశంలో ఒకటి సాయింత్రం సమావేశంలో ఒకటి మొత్తం రెండు తీర్మానాలను నేడు ఆమోదించినది. జాతీయ పరిస్థితిపై తీర్మానం ఉదయం సమావేశంలో 8 గం॥ చర్చ అనంతరం ఆమోదించబడింది. మన కర్తవ్యం:మనముందున్న సమస్యలు" పై తీర్మానం సాయింత్రం సమావేశంలో ఆమోదించబడినది. ఈతీర్మానాలపై సవరణలన్నీ ఉపసంహరించుకోబడినవి.

నిద్రిస్తున్నవారిపై దౌర్జన్యం: ఒకరి మృతి

మరొకరికి తీవ్రగాయాలు

కడప, మే 27

ప్రొద్దుటూరు సమీపంలోగల పుల్లపాడులో నిన్న జరిగిన కొట్లాటలో ఒకరు చనిపోవడం మరొకరికి గాయాలు తగలడం జరిగింది.

శాశిరెడ్డి ఈశ్వరరెడ్డి అనే అతడు మరి 8 మందితో కలసి ఆయుధాలతో వెళ్లి నిద్రిస్తున్న వెంకటపతిరెడ్డి యు. సుబ్బన్న అనేవారిని ఎదుర్కొని తీవ్రంగా గాయపరిచారు అందులో ఒకరు చనిపోయారు.

పోలీసులు దర్యాప్తుప్రారంభించి యిద్దరిని అరెస్టుచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం

సంజీవరెడ్డి దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశం నిమిత్తం 31వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి విమానంలో బెంగుళూరు వెళ్ళి జూన్ 4 న తిరిగివస్తారు.

వార్సాకూటమి, నాటోరాజ్యాలమధ్య నిరాక్రమణ సంధి

--మాస్కో- ప్రకటన

మాస్కో, మే 27

వార్సా ఒప్పందపు దేశాల సమావేశం (కమ్యూనిస్టుదేశాల ప్రతినిధుల సమావేశం) మాస్కో లో ముగిసిన తర్వాత ఒకప్రకటన వెల్లడిస్తూ అంతర్జాతీయ తీవ్రతకు కల్లోలప్రమాదానికి దారితీసే సైనిక ఒప్పందాలు, కూటములను రద్దుపరచాలని విజ్ఞప్తి చేయబడింది.

ప్రస్తుత పరిస్థితులలో రెండువర్గాల మధ్య అభిప్రాయభేదాల వలన యుద్ధవాతావరణాన్ని నిరోధించే అవకాశాలు లేనందున వార్సా ఒప్పందపు రాజ్యాలు-నాటో రాజ్యాల మధ్య ఒక నిరాక్రమణసంధి అవసరమని కమ్యూనిస్టుదేశాలు భావిస్తున్నాయని యీ ప్రకటనలో ఉంది.

ఉభయ పక్షాలూ ఈ దిశువ అంశాలను సంధిలో చేర్చుకోవాలని ఈప్రకటన సూచిస్తున్నది.

(1) జలప్రయోగం గాని, వెదిరింపులుగాని కూడదు [2] ఆంతరంగిక విషయాలలో పరుల జోక్యంకూడదు [3] పరస్పరావగాహన,న్యాయదృక్పథాలతో నేరుగా సమాలోచనలు జరుపుతూ సమస్యలను శాంతియుతవాతావరణంలో పరిష్కరించు కోడం (4) ఇరోపాలో శాంతికి ప్రమాదం ఏర్పడే పరిస్థితుల్లో పరస్పరం సమాలోచించుకోడం.

నాటోకూటమి చర్యలు యుద్ధకారణాలుగా ఉండకుండా జాగ్రత్త పడుతూ వార్సా ఒప్పందపు రాజ్యాలకు భద్రతా, స్వాతంత్ర్యాలను ఈ ప్రకటన హామీచేస్తున్నది.బ్రిటిష్,అమెరికన్ ప్రభుత్వాలు ఒకచెంప అణ్వస్త్ర ప్రయోగాలు కావిస్తుండడం జర్మనీలో యుద్ధప్రయత్నాలు సాగుతుండటం చూస్తే యుద్ధప్రమాదం తొలగుతుందన్న ఆశ దూరమౌతున్నదని కూడా యీ ప్రకటనలో ఉంది.

వార్సా ఒప్పందపు రాజ్యాలన్నీ కలిసి 1955నుండి 244000 మందిని సైన్యంనుండి తగ్గించినట్లు యీ ప్రకటన వెల్లడిచేసింది.

కీర్తిఎక్స్ ప్రెస్ ప్రమాదం: నల్గురుఉద్యోగులఅరెస్టు

రైల్వేఆస్తి 80 వేలదాకా నష్టం

రాజకోట, మే 27

ఈమధ్య జరిగిన కీర్తి ఎక్స్ ప్రెస్ ప్రమాదం సందర్భంగాస్టేషన్ మాస్టర్ శ్రీ శాంతిలాల్ ఖట్, పాయింట్స్ మెన్ శ్రీ శాంతిలాల్ జాపూభాయ్, శ్రీ జీవాభాయ్ నారాయణ భాయ్, ఇంజన్ డ్రయివర్ శ్రీ వాగజీ లక్ష్మన్ లు సోమవారంనాడు అరెస్టు చేయబడినారు.

వీరంతా తర్వాత 2 వేల రూపాయల చొప్పున చెల్లించబడిన బెయిలుపై విడుదలయ్యారు.

ఈ ప్రమాదం వలన రైల్వేకు జరిగిన నష్టం 80 వేలని అంచనాచేయబడింది.

క్రీడారంగంలోకూడా ఇండియాపై పాకిస్థాన్ కక్ష?

టోకియో, మే 27

టోకియోలో జరుగుతున్నఆశియా క్రీడోత్సవాల్లో పాల్గొన్న ఇండియా వాలీబాల్ జట్టు కెప్టెన్ గురుదేవసింగ్ నేడు పాకిస్థాన్ రిఫరీమీద పక్షపాత ఆరోపించి తీవ్రంగా నిరసన తెలియజేశాడు.

నేడు ఇండియాజట్టు ఇరాన్ తో వాలీబాల్ మ్యాచ్ ఆడింది. 16/14, 15/11, 9/15, 15/3 ప్రకారం ఇండియాను ఇరాన్ ఓడించింది. ఈఆటకు రిఫరీగా పనిచేసిన పాకిస్థాన్ అటగాడు సర్దార్ నాసరుల్లాఖాన్ పక్షపాతంతో వ్యవహరించాడనీ జపాన్ ఆటగాడు రిఫరీగా ఉంటాడనిచెప్పి ఆటసమయానికి నాసరుల్లాఖాన్ రిఫరీగా ఎలా వచ్చిందీ సంజాయిషీ ఇవ్వాలనీ ఇండియా కెప్టెన్ తననిరసన లేఖలో కోరాడు.

ఫ్రాన్సుకు స్థిరమైన రిపబ్లిక్ ప్రభుత్వం

స్థాపనకు 'తగు కార్యక్రమాన్ని' ప్రారంభించానని జనరల్ డిగాలీ ప్రకటన

ప్యారిస్, మే 27

జనరల్ చార్లెస్ డిగాలీకి ఫ్రాన్సులో అధికార మివ్వాలని ప్రెసిడెంట్ కోటీని కొందరు అభ్యర్థించిన తరువాత ప్యారిస్ వచ్చిన డిగాలీ రేపటి ప్రధాని పదవి మాట్లాడినట్లు ఎ. ఎఫ్. పి. రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు. దేశ ఐక్యత, స్వాతంత్ర్యాలను పరిరక్షించే రిపబ్లికన్ ప్రభుత్వ స్థాపనకు తాను "సరియైన కార్యక్రమాన్ని" ప్రారంభించానని డిగాలీ నేడుప్రకటించాడు.

రాజీనామాయివ్వ ఫ్లిమ్లిన్ సంసిద్ధత

ఫ్రెంచి ప్రధాని ఫ్లిమ్లిన్ ఫ్రెంచి జాతీయ శాసనసభ రాజ్యాంగ సంస్కరణలపై ఓటుచేసిన తరువాత రాజీనామా చేయగోరు తున్నానని నేడు ప్రకటించాడు.

డిగాలీ ప్రకటనఅనంతరం ప్రధాని ప్రెసిడెంట్ కోటీనికలసి చర్చలుజరిపారు. అంతకుముందు తన సహచరులతో చర్చలు జరిపారు.

ప్యారిస్ లో డిగాలీ చర్చలు

ప్యారిస్, మే 27

జనరల్ ఛార్లెస్ డిగాలీ ఈ ఉదయము ప్యారిస్ నుండి తన గృహానికి వెళ్ళాడు ఆయన గతరాత్రి ప్యారిస్ వచ్చి కన్సర్వేటివ్ ఇండిపెండెంటు పార్టీనాయకుడు ఆంటోనీ పినే, కాథలిక్ ఎం.ఆర్.పి. పార్టీ నాయకుడు మారిస్ స్కియానో లతో సంప్రతించాడు. డిగాల్ తో పాటు ఆతని రక్షకుడు కాప్టెన్ సాలట్ కూడావచ్చాడు.

శ్రీ ఎ. ఎస్. రాజు

హైద్రాబాద్, మే 27

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రాన్స్ పోర్టు అథారిటీ ఫస్టు అసిస్టెంట్ సెక్రెటరీ ఎ. ఎస్. రాజు రోడ్ ట్రాన్స్ పోర్టు పరిశ్రమ ఎదుర్కొనుచున్న ఇబ్బందులను సమస్యలను పరిశీలించుటకు కేంద్ర ప్రభుత్వం ఏర్పరచిన ట్రాన్స్ పోర్టు అడ్వయిజరీ అడ్ హాక్ కమిటీ కార్యదర్శిగా ఉద్యోగాన్ని స్వీకరించుటకు క్రొత్తఢిల్లీ వెళ్ళారు.

జహీరాబాదులో రోడ్ల అభివృద్ధి

వైశాల్యం గూర్చి మునిసిపాలిటీ మరియు పట్టణ ప్రజల మధ్య వివాదం

జహీరాబాద్, మే 27

జహీరాబాదులోని రోడ్ల వెడల్పు ముప్పది అడుగులు ఉండాలా లేక 50అడుగులా అన్నవిషయమై జహీరాబాదు మునిసిపాలిటీ మరియు ప్రజల మధ్య వివాదం ఏర్పడినది.

జహీరాబాదు మాస్టరు ప్లాన్ ప్రకారం రోడ్ల వెడల్పు 80 అడుగులు ఉండాలని నిర్ణయించబడినది. కాని మునిసిపాలిటీ గత వారం సమావేశమైనప్పుడు దీనిని సవరించి రోడ్ల వెడల్పు 50 అడుగులు ఉండాలని నిర్ణయించినది.

మునిసిపాలిటీ చేసిన ఈ సవరణవల్ల రోడ్ల వెడల్పు చేయుటకై అదనంగా రు. 50వేలు ఖర్చు కాగలదు. ఇప్పుడు మునిసిపాలిటీవద్ద ఉన్న మొత్తమొత్తం రు. 15 వేలేను.

బీహారు మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం త్రోసివేత

ప్రతిపక్ష ఆరోపణలకు ముఖ్యమంత్రి ఖండన

పాట్నా, మే 27

బీహారు మంత్రివర్గంపై ప్రతిపక్ష నాయకుడు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని నేడు బీహార్ శాసనసభ త్రోసివేసింది

మంత్రులపై అవినీతి, ఆశ్రిత పక్షపాతం మున్నగు నేరాలను ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్.కె. బాగె ఆరోపించారు. ముఖ్యమంత్రి చాల పెద్ద భవనాన్ని నిర్మించుకొన్నారన్నారు.

ముఖ్యమంత్రి డా॥ శ్రీకృష్ణసిన్హా రెండురోజుల చర్చకు జవాబిస్తూ ఆరోపణలన్నిటినీ నిరాకరించిన తరువాత ఓటింగ్ తీసుకోబడింది. అవిశ్వాస తీర్మానానికిఅనుకూలంగా 90, వ్యతిరేకంగా 207 ఓట్లువచ్చినవి.

లాహోరులోని భారత హైకమీషనర్

ఉపసంహరణకు ఇండియా నిర్ణయం

న్యూఢిల్లీ, మే 27

భారత ప్రభుత్వం లాహోరులోని డిప్యూటీ హైకమీషనర్ ను ఉపసంహరించుకోడానికి నిర్ణయించుకొన్నట్లు తెలుస్తున్నది. తూర్పు పంజాబ్ లోని చండీఘర్ లోని డిప్యూటీ హైకమీషనర్ ను ఉపసంహరించుకోడానికి పాకిస్థాన్ నిర్ణయించినది. ఈ పని పాకిస్థాన్ ప్రేరణతోనే జరిగింది.

ఇద్దరు పాకిస్థాన్ జాతీయుల శిక్ష

హైద్రాబాద్, మే 27

ఫస్టుక్లాస్ సిటీ మెజిస్ట్రేట్ రాయ్ మోహన్ లాల్ పాకిస్తానీ జాతీయులగు గులామ్ మహమద్ రజి యొద్దీన్ అనువారలు తమపాస్ పోర్టురద్దయినా గూడా ఎక్కువకాలం భారత భూభాగంలో ఉన్నందుకుగాను రెండేండ్ల రిజిధారణశిక్షను, నూరురూపాయల సామానాను విధించారు.

నగరంలో వచ్చేజూలై నుండి ఆంధ్రప్రాచ్య విద్యా కళాశాల

నెలకొల్ప ఆంధ్ర రచయితలసంఘ నిర్ణయం

హైద్రాబాద్, మే 27

ఆంధ్ర రచయితల సంఘం కార్యవర్గ సమావేశం మొన్న సంఘకార్యాలయంలో జరిగింది. ఆచార్యఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షత వహించారు. గత సమావేశపు చర్చావివరాలు ఆమోదింపబడినవి.

ఆంధ్రరచయితల సంఘం ఆధ్వర్యాన హైద్రాబాదు నగరంలో ఆంధ్ర ప్రాచ్యవిద్యా కళాశాలను స్థాపించి నిర్వహించవలె నన్న ప్రతిపాదన చర్చింపబడి ఆమోదింపబడింది. ఈ కళాశాల ఆంధ్ర ఓరియంటల్ కాలేజీ అని వ్యవహరింప బడుతుంది. హైద్రాబాదు నగరంలో ఇట్టి కళాశాల అవశ్యకత గుర్తింపబడింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు తెలుగులో ఆరుపు ఎంట్రెన్సు, డిప్లొమా, బి. ఓ. యల్. పరీక్షలకు విద్యార్థులను తయారుచేయుటయే ఈ కళాశాల స్థాపనోద్దేశము. ఇది 1958 జులై నుంచి నిర్వహింపబడుతుంది, కళాశాల నిర్వహణకొరకు శ్రీయుతులు లక్ష్మీరంజనం, డా॥ బి. రామరాజు, యన్. సి. యస్. వెంకటాచారి, వేమూరి ఆంజనేయ శర్మ, చలమచర్ల రంగాచార్యులు, కేతవరపురామకోటిశాస్త్రి గారలతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడింది. కళాశాల నిర్వహణకొరకు కార్యదర్శి శ్రీ రామరాజు సమర్పించిన పథకంఆమోదింపబడింది. కళాశాలకు ఒక గ్రంథాలయమును ఏర్పాటుచేయడానికై శ్రీ యన్. సి. యస్. వెంకటాచారి రూ. 116/- లు విరాళం ప్రకటించారు.

తరువాత ఆంధ్ర కర్నాటక లిపుల ఏకీకరణ విషయం చర్చకువచ్చింది. ఈ విషయంలో ఏకీకరణకు గల సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రజాభిప్రాయమును తెలుసుకొనడానికి శ్రీయుతులు పోతుకూచి సాంబశివరావు, వెంకటాచారి, తులాబందుల రామమోహనరావు, రామలింగంగార్ల తోఒక ఉపసంఘంఏర్పాటుచేయబడింది.

ప్యారిస్ లో డిగాలీ చర్చలు

ప్యారిస్, మే 27

జనరల్ ఛార్లెస్ డిగాలీ ఈ ఉదయము ప్యారిస్ నుండి తన గృహానికి వెళ్ళాడు ఆయన గతరాత్రి ప్యారిస్ వచ్చి కన్సర్వేటివ్ ఇండిపెండెంటు పార్టీనాయకుడు ఆంటోనీ పినే, కాథలిక్ ఎం.ఆర్.పి. పార్టీ నాయకుడు మారిస్ స్కియానో లతో సంప్రతించాడు. డిగాల్ తో పాటు ఆతని రక్షకుడు కాప్టెన్ సాలట్ కూడావచ్చాడు.

సాంకేతిక విద్యాభ్యాసము

ది మార్స్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగులో ఈ క్రింది ఇంజనీరింగు శాఖలలో శిక్షణ ఇవ్వబడును.

1. (a) సివిల్ (b) మెకానికల్ (ఎలక్ట్రికల్- గ్రూపు సర్టిఫికెట్ కోర్సులు- లోయరు హయ్యరు గ్రేడులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు- ప్రతి గ్రేడు ఒక సంవత్సరము- S. S. L. C. లేక సమానమైన పరీక్షలకు హాజరయినవారు తప్పినా ప్యాసయినా- కాంపోజిట్ లెక్కలుఉన్నా లేకపోయినా- అర్హులు-
2. లెటరుప్రెస్ ప్రింటింగుకోర్సు- ఇంగ్లీషులేక తెలుగు- లోయరు హయ్యరు గ్రేడ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు- ప్రతిగ్రేడ్ ఒక సంవత్సరము E. S. L. C. లేక IIIrd From ప్యాసయినవారు అర్హులు.
3. రేడియో సర్వీసుకోర్సు- లండనుసిటి & గిల్డ్సు వారిచే జరుపబడు పరీక్షలు- మొదటి సంవత్సరాంతమున ఇంటర్ మీడియేట్ పరీక్ష రెండవ సంవత్సరాంతమున ఫైనల్ పరీక్ష- అదనముగా "సినిఆపరేషన్" శ్రెయినింగు ఇవ్వబడును. రెండవ సంవత్సరాంతమున గవర్నమెంటు వారి "సినిఆపరేటర్సు" పరీక్షకు కూర్చొనవచ్చును. అర్హతలు మొదటికోర్సుతో సమానము.

ఈ కోర్సులు స్త్రీ పురుషులు, వయస్సుతో నిమిత్తము లేకుండా చదువవచ్చును. ఈ పరీక్షలు ప్యాసయినవారు గవర్నమెంటు లేక ప్రయివేటు ఉద్యోగములలో రు. 100 నుంచి పై జీతములు సంపాదించవచ్చును. హాస్టలు వసతి కలదు వివరములకు ప్రాస్పెక్టసు అప్లికేషనుఫారము ఒక రూపాయి- సెలబస్ లు ఒక సంవత్సరము పరీక్షాపత్రములు గల కేలెండర్ రు. 8-25 మనియార్డరుద్వారా పంపి పొందవచ్చును.

దిమార్స్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్

గాంధినగరం- P. O. Box 845- విజయవాడ 2.

Publicity Arts

VIOLA
VIOLA
పరిమళ ద్రవ్యములు
ఫుడ్ కలర్స్,
పండ్ల రసములు
సిరప్స్
మరియు
పెర్ ఫ్యూమ్ కాంపౌండ్స్
మోడి అండ్ కంపెని.
265, ప్రిన్సెస్ వీధి
బొంబాయి-2.

ప్రాంతీయ భాషా పరీక్షలు

ఉత్తీర్ణతకు గడువు పొడిగింపు

హైదరాబాద్, మే 26

ప్రాంతీయభాషా పరీక్షలలో కడతేరుటకు గడువు ఏప్రిల్ 1959 వరకు ప్రభుత్వం పొడిగించినట్లు ప్రకటించినది. సుమారొక సంవత్సరం నుండి ఉపాధ్యాయసంఘం ఈ తేదీ పొడిగింపుమని కోరుతూ వచ్చినది. హైదరాబాదు ప్రభుత్వ నిర్ణయానుసారం ఏప్రిల్ 1957 వరకే ఆ పరీక్షలలో కడతేరవలసిన కాలపరిమితి ముగిసినది. అప్పటినుండి ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లు ఆగిపోయినది. సంఘం కోరికపై 2 ఏండ్లు మాత్రమే గడువు పొడిగింపబడినది. అంతకుమించి పొడిగింపబడదనికూడా ప్రభుత్వ మాదేశించినది. అందరూ కడతేరడాని కనువగునట్లుగా 5 ఏండ్ల గడువు సంఘం కోరియుండెను.

ఈ అవకాశాన్ని జారవిడువకవచ్చే రెండు పరీక్షలలో కూర్చొని ఉపాధ్యాయులు కడతేరవలసిందని ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. సంఘశాఖల పక్షాన వివిధ కేంద్రాలలో శిక్షణ తరగతులు జూన్ మధ్యప్రాంతంనుండి ఏర్పాటు చేయబడును.

కేరళలో డాక్టర్ శ్రీమాలి నాల్గురోజుల పర్యటన

త్రివేంద్రమ్, మే 27

కేంద్ర విద్యా ఉపమంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఈనెల 28 నుండి కేరళలో నాలుగురోజులు పర్యటించగలరు. వీరు 28న కొజైకోడ్‌కు చేరుకుంటారు. తర్వాత మాడపల్లి రామేశ్వరవురం, తిరుచూర్ మీదుగా త్రివేంద్రమ్ వెళ్ళుతారు.

పాముకాటుకు గురైన కానిస్టేబుల్

తెంగ్లూర్, మే 27

దొంగసారాను తీసుకొనివెళ్లుతున్న ఒకవ్యక్తిని వెన్నాడటంలో గోపాలరెడ్డిఅనే కానిస్టేబుల్ త్రాచుపాము కాటుకు గురిఅయి అసువుల కోల్పోయాడు.

సారాను చేరవేస్తున్న వ్యక్తిపోలీసు వెంబడిస్తున్నందున ఒకచెరుకు తోటలో ప్రవేశించి పరుగెత్త ప్రారంభించాడు. అతన్ని వెన్నంటడంలో పోలీసు కానిస్టేబుల్ పాముకాటుకుగురయినాడు.

శ్రీసత్యనారాయణ

(డిస్ట్రిక్ట్ కలెక్టర్) భువనగిరి

వ్రాయుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్ గారు నా భార్య కంటి పరీక్షచేసి, ఒక కంటి అద్దముల జోడు ఇచ్చిరి. కండ్లకు హాయినిచ్చుచున్నది. వీరి కంటిపరీక్ష అనుభవముగల అధునాతనమైనది కంటి పరీక్ష నిమిత్తమై వీరు అధునాతన పరికరములు ఎల్లయు సమకూర్చుకున్నారు. భువనగిరి క్యాంపులో సుమారు రెండు వందలకన్న అధికప్రజల నేత్ర రోగములు పరీక్షించిరి. పరీక్షింపబడిన ఈ ప్రజలందరికి ఆరోగ్యమై సంతృప్తిగలిగినట్లు నాకు తెల్సి చాల సంతోషమైనది నేనును నా అనుభవము వల్ల వీరు గొప్ప ప్రవీణులని తెలిసికొన్నారు.

సం. ( ) తేది 7-1-1950.

మీరును మీకండ్ల పరీక్షచేయించి మీ కనువగు కంటి అద్దములను చేయించుకొనుటకు రాష్ట్రపు ప్రఖ్యాత నేత్రపరీక్షా నిపుణులు డాక్టర్ లుఖ్మాన్ గారి సేవను పొందుడు.

మేనేజర్ పోరూం కాఫీనా

డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్

కంటివైద్య నిపుణులు:

హెడ్ ఆఫీసు:

"జనతా ఆప్టికియన్"

నిజాంపాహీరోడ్,

ఫోన్ నెం: 5141.

బ్రాంచి ఆఫీసు: ఖదీం పోరూం

సుల్తాన్ బజారు, ఫోన్ నెం: 5277.



విళంబి సం॥ జ్యేష్ఠ - శు॥ దశమి
సా. 4-26 ఉ. ఉ. 10-59
సా. వ. 6-38 మొ: 8-7 వరకు.
(శాలివాహన శకము : 7-8-1880)
1957 మే 28 బుధవారము.

కఠిన శాపము

"నేను నా భావమును చీనానుండిగాని, రష్యానుండిగాని తెచ్చియుండలేదు. అది ఈ ఆర్యభూమిలోని ఒక ధర్మ భావన. "ఏ మనుష్యుడు తన సోదరులకు పెట్టకుండ ఊరకే అన్న సంగ్రహము చేయుచుండునో, వాడు తన హత్యకొరకు సంగ్రహించుకొనుచున్నా"డని ఉపనిషత్తులు చెప్పుచున్నవి. ఇంతకంటె కఠినముగా యెవరు శపింపగలరు?"

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 మే 28
బుధవారము

నగర కార్పొరేషన్ సమస్యలు

హైదరాబాదునగర మ్యునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన కొన్ని సమస్యలను గూర్చి నగర మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ గారు మరియు నగర మ్యునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారు పత్రికావిలేఖరులతో మాట్లాడుచు కొన్ని వివరణలు గావించియున్నారు. కొంత కాలమునుండి నగర ప్రజలను ఆందోళన పరచుచున్న సమస్య ఆస్తిపన్ను. ఈ మధ్య మ్యునిసిపల్ కార్పొరేషన్ యీ పన్నును హెచ్చించుటకు నిర్ణయించినట్లు వెల్లడియగుచున్నది. ఈ హెచ్చింపు నగరములోని గృహయజమానులలో తీవ్ర అసంతృప్తిని కలిగించినది. మొత్తము ఒక లక్ష ముప్పదివేల ఆస్తిపరులలో డెబ్బది మూడువేల మందికి ఆస్తిపన్ను హెచ్చింపు నోటీసులు అందజేయబడినట్లు యీ పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడిచేయబడినది. పన్ను విధింపులో హెచ్చింపుచేయు సమస్యనుగూర్చి నిర్ణయము తీసికొనుటకుముందు నివాసగృహాలు, అద్దెకు గృహాలు అను రెండు తరగతుల గృహాలనుగూర్చి ప్రత్యేకముగా ఆలోచించుట జరిగినదనియు భారతదేశములోని అన్ని కార్పొరేషన్‌లకన్న తక్కువ ఆస్తిపన్నును హైదరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ వసూలు చేయుచున్నదనియు మేయర్ గారు తెలిపియున్నారు. మేయర్ గారి వివరణ సరియైనదే కావచ్చును. కాని గడచిన కొన్ని సంవత్సరాల పరిస్థితులను పరిశీలించినప్పుడు యీ విషయమై పునరాలోచించవలసిన ఆవశ్యకత కలదని తెలియుచున్నది.

ఇప్పటివరకు యీ ఆస్తిపన్ను నోటీసులకుబదులుగా నలుబది రెండువేల పైచిలుకు అభ్యంతర పిటిషన్లు దాఖలుచేయబడినట్లు యీ సందర్భమున ప్రకటించబడినది. ఇందువలన యీ పన్నును గూర్చి ప్రజలలోగల అసంతృప్తి వెల్లడియగుచున్నది. ఈపిటిషన్లను త్వరగా విచారించుటయేర్పాటుజరిగినదనియు పన్ను అక్రమముగా హెచ్చించబడిన యెడల సవరణచేయుట జరుగగలదనియు మేయర్ గారు తెలిపియున్నారు. మేయర్ గారి యీ వైఖరి ప్రశంసనీయమైనది. మొత్తముమీద నగరములోని ప్రజాభిప్రాయమును గమనించి, పరిస్థితులను దృష్టిలోనుంచుకొని యీ ఆస్తిపన్ను హెచ్చింపును గూర్చి పునఃపరిశీలన జేయుట భావ్యముగా నుండగలదు హెచ్చింపు ప్రస్తుత పన్ను కన్న ఆరురెట్లు యెక్కువగా నున్నదని కొందరు తెలిపియున్నారనియు, దానిని విచారణచేయగలమనియు మేయర్ గారు తెలిపియున్నారు. ఈ ప్రకటన అందరికి సంతృప్తి కలిగించగలదని ఆశించుచున్నాము. ప్రస్తుతము చేయబడినది రివిజన్ మాత్రమేననికూడ మేయర్ గారు తెలిపియున్నారు. ఏమైనప్పటికిని తీవ్రమైన ప్రజాభిప్రాయమును గమనించి, అనుగుణమైన సవరణలు చేయుట జరుగగలదని ఆశించుచున్నాము.

నగరములో యీ మధ్య కొంతకాలమునుండి రోడ్లు ఉండవలసినంత పరిశుభ్రముగా లేవు. రోడ్లప్రక్క కాలిబాటలు మూత్రముతో దుర్గంధపూరితములై యున్న నిదర్శనాలు కనుపించుచున్నవి. బహుశా తగినన్ని మూత్రశాలలు లేకపోవుటయే ఇందుకు కారణము కావచ్చును. ఆరోగ్యాభివృద్ధి దృష్ట్యా కార్పొరేషన్ తగినన్ని మూత్రశాలలు నిర్మించగలదని యీ సందర్భమున మ్యునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారు తెలిపియున్నారు. మురికి పేటల నిర్మూలననుగూర్చికూడ తగిన శ్రద్ధ తీసికొనబడగలదని యీ సందర్భమున ప్రకటించుట జరిగినది. తమ డ్రెయినేజీలను నగర డ్రెయినేజీలో కలుపజాలనివారికి ఋణాలుయిచ్చుట జరుగగలదనికూడ యీ సందర్భమున తెలియజేయబడినది. ఈ ఋణాలు అర్హులైనవారికి మాత్రమే లభించవలెననియు పైర్వీలు మొదలైనవాని ప్రభావము తక్కువగా నుండవలెననియు మేముకోరుచున్నాము. పార్కులు, గ్రంథాలయాలు తెరచుటకు ఒక లక్ష రూపాయలు కేటాయించబడినవనియు ప్రజలు యేబదిశాతము యిచ్చినచో యీ మొత్తము ఖర్చు రాగలదనియు యీ సందర్భమున తెలిపినారు. ఈ యేబదిశాతము షరతు కొంత కష్టమైనదని చెప్పకతప్పదు.

శ్రీకాకుళం జిల్లాలో కాటక పరిస్థితులు

ముఖ్యమంత్రికి శ్రీ పున్నయ్య (ఎం. ఎల్. ఏ) మెమోరాండం

హైదరాబాద్, మే 27

ఇచ్ఛాపురం, పాతపట్నం, టెక్కలి తాలూకాల్లో కాటక పరిస్థితులు ఏర్పడ్డాయనీ ప్రభుత్వం తక్షణసహాయాన్ని అందజేయాలనీ శ్రీ కె. పున్నయ్య (ఎం.ఎల్.ఏ- శ్రీ కాకుళం) ముఖ్యమంత్రికొక మెమోరాండం అందజేశారు.

ఈ మూడు తాలూకాల్లోని వందగ్రామాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిపోయాయట. కొన్ని చోట్ల త్రాగేనీటికే కరవు ఏర్పడిందనీ కుందెడు నీరు సంపాదించడానికి మైళ్ళకొలది నడిచి తెచ్చుకోవాల్సి వస్తున్నదనీ ఆయన తెలిపారు.

ఈ కాటకప్రాంతాల్లో పర్యటించవలసిందిగా ఆయన ముఖ్యమంత్రినభ్యర్థించారు.

అన్నిటికన్న ఎక్కువ కాటకానికి లోనవుతున్న ప్రాంతం టెక్కలిపల్లి తాలూకాఅని శ్రీ పున్నయ్య చెప్పారు. (ఎ. ఎన్. ఎస్)

శంకరంపేట ఉపాధ్యాయుల నిర్మాణ కార్యక్రమము

ప్రత్యేక శంకరంపేట, మే 27

అందోలుతాలూకాకుచెందిన శంకరంపేట గ్రామనివాసులైన సుమారు 30 మంది ఉపాధ్యాయులు గత సంవత్సర మొక క్లబ్బు స్థాపించిరి. వైజ్ఞానిక వినోద కార్యక్రమములతోపాటు దాని ఆధ్వర్యంలో నిర్మాణ సాంఘిక సేవా కార్యక్రమము జరుపవలెననీ, విద్యార్థులతోడ్పాటు కూడా పొందాలనీ, తద్వారా విద్యార్థులలోను గ్రామజనులలోను కాయశ్రమపు గౌరవమును, జాతీయ భావమును పెంపొందించాలనీ ఉద్దేశించబడింది. గత సంవత్సరము వేసవిసెలవులలో స్థానికగ్రంథాలయోద్ధరణ, వైజ్ఞానిక సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యావిషయకమైన సర్వే చేయనైనది శీతాకాలపు సెలవులలో 60అడుగుల చిన్నరోడ్డునిర్మించారు.

ఈ యేడు వేసవిలో ఇక్కడికి సమీపములో ఉన్న కమలాపురం గ్రామంలో జీర్ణ పాఠశాల గృహమును పునర్నిర్మాణం చేయ నిశ్చయించి 19 వ తేదీ స్థానిక దేశపాండ్యగారయిన శ్రీ సీతారామారావుగారిచేత ప్రారంభము చేయించారు. ఈ నెలాఖరువరకు అది పూర్తికాగలదు. జూన్ మొదటి వారములో పాఠశాల భవన ప్రారంభోత్సవము జిల్లావిద్యాశాఖాధికారి చేస్తారు

.....

ఇండోనీషియా తిరుగుబాటుదార్ల నాయకుల అరెస్టు

జకార్తా, మే 26

ఇండోనీషియా తిరుగుబాటుదారుల ఐదుగురు ప్రముఖ నాయకులు అరెస్టుచేయబడి మకాసర్‌లో ఉంచబడినారని అధికారికంగా తెలుపబడుచున్నది. అరెస్టుచేయబడిన నాయకుల పేర్లుమాత్రం వెల్లడి చేయబడలేదు. వీరు మూర్పు ఇండోనీషియాలోని పూర్వ సైనిక ప్రధానాధికారి లెఫ్టినెంట్ కల్నల్ మహమ్మద్ సాలెహ్ హాడి తిరుగుబాటుదార్ల ప్రభుత్వ సమాచారమంత్రి మొక్తర్ లింటాంగ్ ఇంకా మత వ్యవహారాల మంత్రి మున్నగువారు అయి ఉండవచ్చునని భావింపబడుచున్నది.

వీరు గాక ఇంకా తిరుగుబాటుదార్ల నాయకులు పలువురు అరెస్టు చేయబడినారట.

రివెన్యూమంత్రి శ్రీకళావెంకట్రావు 29 వ తేదీ మధ్యాహ్నమునినుండి ఉదకమండలానికి వెళ్ళి అక్కడ దక్షిణజోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని కోయంబత్తూరు, బెంగుళూర్లమీదుగా జూన్ 4 న హైదరాబాద్ వస్తారు.

దేశంలో సాంఘిక సంక్షేమ కార్యకలాపాలు

1951-61వ సంవత్సరాల మధ్య సాధించిన పురోగతి

న్యూఢిల్లీ, మే 27

భారత దేశంలోని సాంఘిక సంక్షేమ కార్యకలాపాల సమగ్ర సమీక్షను తయారుచేసి ప్రచురించడానికి తోడ్పడే నిమిత్తం పరిణాళికా రచనా సంఘం నెలకొల్పిన సలహా సంఘం రాష్ట్రాలకు, కేంద్ర మంత్రిత్వశాఖలకు, మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు, అఖిల భారత, ప్రాంతీయ అనధికార సంస్థలకు సవివరమైన ప్రశ్నావళిని విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ క్రిందగల కార్పొరేషనులు, మునిసిపాలిటీల కార్యకలాపాల సమగ్ర సమీక్షను కూడ అందచేయాలని కోరబడింది.

ఈ ప్రచురణ 'భారతదేశంలో సాంఘిక సంక్షేమ ప్రణాళికలు, పురోగతి, 1951-61' అనే పేరుతో ప్రచురించబడుతుంది.

ప్రశ్నావళిలో ఏడు విభాగాలున్నాయి. ప్రభుత్వ స్థాయిలో పరిపాలనా నిర్వహణ, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సాంఘిక శాసనాలు, సాంఘిక సేవాశిక్షణ, సాంఘిక సంక్షేమ సంస్థల అభివృద్ధి, పరిశోధనలు, సాధించిన అభ్యుదయం అన్న వివిధ విభాగాల క్రింద సమాచారం సేకరించబడుతుంది.

సాంఘిక సంక్షేమ రంగంలో పని చేస్తున్న సిబ్బందియొక్క అర్హతలు, శిక్షణానుభవం, అనుభవం ఖర్చులకు ధన సేకరణ మార్గాలు, యితర సంస్థలతో సహకారం మొదలైన విషయాలకు సంబంధించిన సమాచారం సేకరించ బడుతుంది.

ఈ సలహా సంఘానికి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ అధ్యక్షురాలు. ప్రణాళికా రచనా సంఘం, కేంద్ర మంత్రిత్వశాఖల ప్రతినిధులు యిందులో సభ్యులు.

పశుగ్రాసం దొంగతనంలో ఒకరి హత్య

అనంతపురం, మే 27

పశుగ్రాసంకొరకు వచ్చిన కొందరు దొంగల ఎదుర్కొనడంలో అనంతపురం జిల్లా తలుపుల గ్రామశివారు రెడ్డివారి పల్లిలో ఒక కానలి అతను తన ప్రాణాల బలి ఇచ్చాడు.

పశువుల కొట్టంలోకి చొప్పున కాజేయ కొందరు దొంగలు ప్రవేశించగా కావలివాడు గంగన్న మేల్కొన్నాడు. ఇతను రెడ్డ రెడ్డన్న నౌకరు. దొంగలు అతనిపై రాళ్ళు రువ్వగా అతను ఎదిరించాడు దానిపై క్రూరంగా దొంగలు అతన్ని చంపారు.

బేసిక్ విద్య దేనికి తీసిపోయేదికాదు

దాని వ్యాప్తివల్ల దేశ సమస్యలనేకం తీరగలవని శ్రీమన్నారాయణ ఉద్బోధ

చండీగఢ్, మే 27

బడిపిల్లల వ్యక్తిత్వాలను ఆరోగ్యకర వాతావరణంలో అభివృద్ధి పరచడానికి పాఠపద్ధతులనుండి తప్పించి బోధన కావించేందుకు ఉద్దేశించిన బేసిక్ విద్యను విస్తృతంగా అమల్లోకి తేవడానికిగాను యికముందు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసే పాఠశాలన్నీ బేసిక్ పాఠశాలలుగా ఉంటే మంచిదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ నిన్న యిక్కడ బేసిక్ శిక్షణ కళాశాల స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ సూచన చేశారు.

ప్రస్తుత విద్యావిధానం కన్నా బేసిక్ విద్యావిధానం తక్కువ స్థాయిలో నిదన్న దురభిప్రాయం ఉన్నదంటూ శ్రీమన్నారాయణ పిల్లలను స్వయం పోషకత్వానికి నడిపించే బేసిక్ విద్య ప్రస్తుత విద్యావిధానం కన్న ఉత్తమమైనదని పేర్కొన్నారు. గ్రామ ప్రాంతాల్లో ఎక్కువగా బేసిక్ పాఠశాలల్ని స్థాపించాలనీ, ఇకపట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్ని త్వరగా బేసిక్ పాఠశాలలుగా మార్చాలనీ శ్రీమన్నారాయణ కోరారు.

గ్రామాల్లో బేసిక్‌విద్య నేర్పితే గ్రామాలవారు ఉద్యోగాల కోసం పట్టణాలకుఎగబడడంఉండదనీ అక్కడికక్కడే వారు వృత్తి విద్య అనుభవాల్ని వినియోగించుకొని జీవనోపాధులు కల్పించుకొనే శక్తి సమకూరిన వారవుతారనీ శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. ప్రస్తుతం పిల్లలు బేసిక్ విద్య నేర్చుకొంటే ప్రభుత్వ పర్వీసుల్లో ఆంగ్లభాషకు ప్రాధాన్యం ఉంటున్నందున పోటీ పరీక్షలప్పుడు కొంత అసౌకర్యం కలిగేమాట నిజమేననికూడా శ్రీమన్నారాయణ ప్రస్తావించారు. ఏ విద్యకుగాని బేసిక్ విద్య తీసి పోదన్న అభిప్రాయం ఏర్పడిన నాడు యీ అసౌకర్యంకూడా తొలగిపోగలదని ఆయన అన్నారు.

బేసిక్ విద్యవల్ల నిరుద్యోగ వాతావరణం చాలవరకు తగ్గిపోయి అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సాంకేతిక ప్రజ్ఞ ఎక్కువగా లభించే అవకాశం ఉంటుందని శ్రీమన్నారాయణ ఉద్బోధించారు.

(యు-పి-ఐ)

అగ్ని ప్రమాదం వల్ల ఆహారధాన్యాల ధ్వంసం

ఝులాద్, మే 27

రెండు వేల మణుగుల ఆహారధాన్యాలు ఇక్కడఅగ్నిప్రమాదంవల్ల బూడిదరాశిగా మారినవి. పదిపశువులు గూడా మరణించినవి. ఈప్రమాదం వల్ల కలిగిన నష్టం రు. 2 లక్షల వరకు ఉండగలదని అంచనా వేయబడినది. పది గంటలు అగ్నినిర్వాపకదళం కృషిచేసిన తర్వాత మంటలు చల్లార్చబడినవి.

మధ్యప్రదేశ్ అసెంబ్లీకి చంపాదేవి ఎన్నిక

ట్రిబ్యూనల్ తీర్పును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు

జబల్‌పూర్, మే 27

మధ్యప్రదేశ్ విధానసభకు తనఎన్నికను రద్దుచేస్తూ ఇచ్చిన తీర్పుపై మిస్ చంపాదేవి (కాంగ్రెస్) పెట్టుకొన్న పిటిషన్‌ను మధ్యప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి విచారించి ట్రిబ్యూనల్ తీర్పును కొట్టివేసినది.

ట్యూనీషియా సమస్య

తిరిగి భద్రతామండలికి తీసుకొని పోబడగలదని బర్జీబా

ట్యూనిస్, మే 27

ట్యూనీషియా అధ్యక్షులు హాబీబ్ బర్జీబా భద్రతా మండలికి ట్యూనీషియా తన సమస్యను మరొకమారు తీసుకొని పోగలదని ప్రకటించారు.

ట్యూనీషియా పరిస్థితి ప్రస్తుతం యుద్ధానికి సమీపంగా ఉన్నదని తెలుపుతూ వీరు అల్జీరియా తిరుగుబాటుదారులతో ఫ్రెంచిసైనికులుట్యూనీషియాలో ఘర్షణకు దిగారన్న వార్తల ఖండించారు.

ట్యునిస్‌లో ఫ్రెంచి పతాక చింపివేత

ట్యునిస్, మే 27

నిన్న ట్యునిస్‌లో ప్రజలు ప్రదర్శనలు జరిపిన సందర్భంగా ఒక భవనంమీద ఎగురుతున్న ఫ్రెంచిపతాకాన్ని చింపివేశారు.

ట్యూనీషియా ప్రభుత్వంతో యీ విషయంపై ఫ్రెంచి వర్గీయత్వం ఆక్షేపణ కావించింది.

ఈ సంఘటనపట్ల నిరసనగా ఫ్రెంచి రేడియో అధికారుల నిర్వహణలో ఉన్న ట్యూనీషియా బ్రాడ్ కాస్టింగ్ సంస్థ గతరాత్రి వార్తా ప్రసారాల్ని ఆపివేసింది.

కాంగ్రెసు అభ్యర్థుల్ని గెలిపించాలి

కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా ఖమ్మం డి. సి. సి. అధ్యక్షుని విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, మే 27

ఖమ్మంజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు తెలంగాణా ప్రాంత కాంగ్రెసు కార్యకర్తలకు ఇలా విజ్ఞప్తి చేశారు:

అఖిలభారత కాంగ్రెసు సంఘం ఆదేశాలే మనఆదేశాలుగా వాటి నీడల్లోనే మన కార్యక్రమాలను నిర్ణయించుకుంటూ సమైక్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నియోజక వర్గాల నుంచి ఎన్నికకు సిద్ధమవుతున్న ఆంధ్రప్రదేశ్ యం. యల్. సి. ఎన్నికలలో కాంగ్రెస్ పక్ష అభ్యర్థుల సంపూర్ణ విజయానికి తోడ్పడవలసిందిగా కోరుచున్నాను.

తెలంగాణా ప్రాంతంలో కార్యకర్తలు సమైక్యకృషితో, ముక్త కంఠంతో ముందుకు సాగిపోవాల్సిన అవసరం యెంతయినావుంది. ముఖాతత్వాలు, వర్గీయ కలహాల కారణంగా, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రతిష్టంభనం యేర్పడుతున్నది. తెలంగాణా ప్రాంత కార్యకర్తలమైన మనం మనలోని పరస్పరవిభేదాలనూ, అంతరాలనూ వదిలి అత్యంత సన్నిహితులమై కాంగ్రెస్ లక్ష్యాన్ని ఫలప్రదం చెయ్యాలి. ఈఎన్నికలో అవకాశం లభించని సమర్థులు గూడా వుండవచ్చును. దీన్ని మనసులోఉంచుకొనక క్రమశిక్షణ బద్ధంగా వ్యవహరించాలి మనక్రమశిక్షణని ప్రజలకు నిరూపించుకోవాలి. ఇలా నిరూపించడం వల్ల వారిలో ఒక సత్ప్రభావం కలుగగలదు. సోదర కార్యకర్తలు సుసంఘటితులై ప్రదేశ్ సంఘం ప్రతిపాదించిన అభ్యర్థుల సంపూర్ణ విజయానికి తోడ్పడవలసిందిగా కోరుచున్నాను."

శాంతియుత సహజీవన విధానం

యునైటెడ్ స్టేట్సు అవలంబించడం దానికి ఇతర రాజ్యాలకు శ్రేయస్కరమని కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, మే 27

శాంతియుత సహజీవనాన్నియునైటెడ్ స్టేట్సు అవలంబించినచో యునైటెడ్ స్టేట్సులోనేకాక ఇండియా ప్రజాచైనా, పాకిస్తాన్, ఇండోనీషియా, ఇరాన్, అరబ్ దేశాల అభివృద్ధికి ఈ దేశాలలో అమెరికన్ ఉత్పత్తులకు మార్కెటులు లభించడానికి అవకాశాలు ఏర్పడగలవని సోవియటు ప్రధాని నికిటా కృశ్చేవ్ పేర్కొన్నారు.

గత శనివారం ఇక్కడ వార్సా ఒప్పంద రాజ్యాల సభలో ప్రసంగిస్తూ విదేశములందు తమ సైనిక స్థావరాల పశ్చిమ రాజ్యాలు ఎత్తివేసిన కాస్మిక్ మండలాన్ని నిరాయుధంగా ఉంచుటకు సోవియటు యూనియన్ అంగీకరింపగలదన్నారు.

యునైటెడ్ స్టేట్సు ఒక్కటే ఖండాంతర రాకెట్లపై గుత్తాధికారాన్ని కలిగిలేదని శాంతియుత సంప్రదింపుల ద్వారా ప్రాక్ పశ్చిమ విభేదాలన్నింటిని సమన్వయ పరచుకొనవచ్చునని కృశ్చేవ్ హెచ్చరించాడు.

తూర్పు జర్మనీ పోలెండ్ జకోస్లేవేకియాలలో మధ్యరకం రాకెటు ప్రయోగ కేంద్రాల రష్యా స్థాపించినదని చేయబడు ఆరోపణల ఖండించారు.

అమెరికా మరియు నాటో రాజ్యాలు అవలంబిస్తున్న విధానాలకు ఈ దేశాలు తప్పని సరిగా ప్రతి క్రియలను జరుపవలసి వస్తున్నదని స్వయం రక్షణార్థం వార్సా ఒప్పంద రాజ్యాలు జాగ్రత్తపడక తప్పదని అన్నారు. వార్సా ఒప్పందం భద్రత దృష్ట్యానే ఏర్పడినది. ఈ సోషలిస్టు రాజ్యాలపై ఏవైన దురాక్రమణకు దిగిన వానిని నాశనం చేసేవరకు మేముఊరుకోము అని అన్నారు కృశ్చేవ్.

పశ్చిమ రాజ్యాలు తమ పరిధిన్న యుద్ధధోరణిని విడనాడటంలేదని శీఘ్రాగ్ర చర్చలు సాగకుండా లేనిపోని అడ్డంకుల పన్నుతున్నాయని ఆరోపించారు.

ట్యునీషియాసమస్య విజృంభించకుండా ప్రయత్నాలు

భద్రతా సంఘానికి నివేదించకుండానే పరిష్కారానికై అమెరికా వర్గాల కృషి

ప్యారిస్, మే 27

ట్యూనీషియాలో సంఘటనలు సైనిక స్థాయిని దాటి రాయబార స్థాయిని చేరుకున్నాయి. అయినా పరిస్థితి తీవ్రతమాత్రం ఏమీ తగ్గడంలేదు. ట్యూనీషియాలోని ఫ్రెంచిఛార్జి డి అఫేర్స్ వీరిబెనార్డుకు ఒక లేఖలో ట్యూనీషియా అధ్యక్షుడు హాబీబ్ బోర్గిబా ట్యూనీషియా సమస్యను భద్రతాసంఘం ముందుకు తేవడం కర్తవ్యమైన విషయమని స్పష్టపరిచాడు ట్యూనీషియా యుద్ధమధ్యంలోగాని లేదా యుద్ధ ప్రాంగణంలోగాని నిలుపబడిందని కూడా బోర్గిబా అన్నాడు.

నిన్న ప్రభుత్వ పక్షమైన నియో దస్తూర్ పార్టీ ట్యునిస్‌లో జరిపిన ప్రదర్శనల సందర్భంగా బోర్గిబా నిన్న సాయంత్రం ఒకబ్రాడ్ కాస్టు ప్రసంగము కావించాడు. నిన్నప్రదర్శకులు తమకు ఆయుధాలు ఇవ్వాలిందనీ ఫ్రెంచి దళాల్ని వెడలగొట్టుతామనీ నినాదాలు చేశారు.

ఈపరిస్థితి ఇలా ఉండగా నిన్న అంతా రాయబార స్థాయిలో చర్చలు కూడా జరిగాయి. ఫ్రెంచి ఛార్జిడి అఫేర్సు బెనార్డు రెండు గంటల సేపు స్టేట్ సెక్రెటరీ బెహిలాల్గాం, విదేశాంగమంత్రి సాదోక్ మక్కాదెలతో చర్చలు సాగించాడు.

ప్రస్తుత పరిస్థితులనేకం దృష్టిలో ఉంచుకుంటే ఫ్రెంచి సేనలు ఉపసంహరించుకోబడడం సాధ్యపడే విషయం కాదని ట్యూనీషియా ప్రభుత్వంకూడా గ్రహించినట్లు ప్యారిస్ వర్గాలు భావిస్తున్నాయి. అవకాశం అనుకూలిస్తే యీచర్యలు తీసుకోబడగలవని తెలుపబడింది.

ట్యూనీషియా సమస్యను భద్రతా సంఘానికి నివేదించినందువల్ల స్నేహపూర్వకంగా పరిష్కారం కాగల అంశాన్ని క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టినట్లే కాగలదని ట్యూనీషియాకు వివరించబడిందని ప్యారిస్ వర్గాలన్నాయి. సమస్యను అంతర్జాతీయం కావించడం వల్ల లాభం ఉండదని పదేపదే చెప్పబడుతున్నది. ప్రస్తుత ఉత్తరాఫ్రికా పరిస్థితివల్ల ఏసమస్యగానిఅంతర్జాతీయం కాగల అవకాశాలే హెచ్చుగా కనిపిస్తున్నాయి.

అమెరికా రాయబార ప్రతినిధులు కూడా ఫ్రెంచిట్యూనీషియావివాదాన్ని విజృంభింపకుండా చేయాలనే ప్రయత్నాలు జరిపారు. నిన్న వాషింగ్టన్‌లోని ఫ్రెంచి ప్రతినిధి హార్వేఆల్బండ్, ట్యూనీషియా ప్రతినిధి మోగీస్లీలు అమెరికా స్టేట్ శాఖకు రావింపబడ్డారు. అక్కడ చర్చలు జరిగాయి

అల్జీర్స్‌లోని అమెరికా కాన్సుల్ నిన్నటి ఫ్రెంచి అధికారులతో మంతనాలు జరిపాడు కూడా.

ప్రస్తుత పరిస్థితుల్లో ట్యూనీషియాను వివాదప్రధానమైన సమస్యగా రూపొందించకుండా పరిష్కారావకాశాలు పరిశీలించేందుకు మున్ముందు ఇంకా ప్రయత్నాలు కొనసాగించబడగలవని ఆశిస్తున్నారు.

గోరింటాకు ఎగుమతివల్ల 15న్నర లక్షలఆదాయం

న్యూఢిల్లీ, మే 27

ఇండియాలో ఏటా 70 వేల మణుగుల గోరింటాకు ఉత్పత్తి అవుతున్నది. ఇందులో సూటికి సుమారు 85 వంతులు విదేశాలకు ఎగుమతి చేయబడుతోంది గోరింటాకుఎగుమతివల్ల ఇండియాకు ఏటా 15.5 లక్షల రూ. విదేశద్రవ్యం లభిస్తోంది. ఇండియానుంచి గోరింటాకును దిగుమతిచేసుకొంటున్న దేశాలలో ముఖ్యంగా పేర్కొనదగినవి ఫ్రాన్సు టర్కీ, ట్యూనీషియా, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలు.

బ్రెజిలులో, గోరింటాకు కాంఫైర్ అనే పేరుతో వ్యవహృతమైంది. ఇండియా, చైనా, పశ్చిమఆసియా దేశాలలోగోరింటాకు పరిశోధన ద్రవ్యంగా ఉపయోగింపబడుతోంది. అమెరికాలో అది తోళ్ళను పదును చెయ్యడంలోను మందుల తయారీలోను విరివిగా వినియోగించబడుతోంది. ఫ్రాన్సు, ఇటలీలలో అది అంగరాగాలను గోరుపూతలను యితర ప్రసాధక ద్రవ్యాలను ఉత్పత్తి చేయడంలో వినియోగించబడుతోంది. గోరింట చెట్టు రకరకాల నేలల్లోను రకరకాల వాతావరణ పరిస్థితులలోను ఏపుగా ఎదుగుతుంది. ఇండియాలోనే గాక ఈజిప్టు, సూడాన్‌లలో కూడా గోరింటచెట్లు విస్తారంగా పెంచబడుతున్నాయి. కొంత వరకు ఇరాక్, మెడగాస్కర్, పాకిస్తాన్, ఆస్ట్రేలియాలలోకూడా యీ చెట్లను పెంచడం జరుగుతోంది. ఇండియాలో వాణిజ్య ప్రయోజనాల నిమిత్తం యీ చెట్లు ముఖ్యంగా పంజాబు, బొంబాయి, మధ్యప్రదేశ్, రాజస

నేటిరాత్రి నేటిరాత్రి

కాశినాథ్ ప్రొడక్షన్స్ వారి

శ్రీ రామాంజనేయ యుద్ధం

తెలుగు

తా॥ శ్రీరంజని- సంధ్య- హేమలత- అమర్‌నాథ్- రాజనాల- ముక్కామల- రఘురామయ్య- సూరిబాబు- మిక్కిలినేని- కాంతారావు- బేబి చంద్రకళ.

సాగర్ & అలంకార్

హైదరాబాదు. సికింద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం॥

తదుపరి మార్పు: లక్ష్మి- వరంగల్.

Trupix షాహ్ ఫిక్చర్స్ రిలీజ్.

4వ సంయుక్తవారం

ఫిలిమ్ ఇండియా కార్పొరేషన్ వారి

సోనె - కి - చిడియా

తారాగణం: నూతన్, బాలరాజ్ సహాని, ప్రతిమాదేవి, కుంకుం, తలత్.

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-30; 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్

4 వ విజయవంతమైన వారము

నేషనల్ టాకీ డిస్ట్రిబ్యూటర్స్ సమర్పించు

శివకామిని వారి

వీరఖడ్గం

(తెలుగు)

తా॥ ఎమ్. జి. రామచంద్రన్, టి. ఆర్. రాజకుమారి మొ॥

కమల్ & అజంతా

హైదరాబాదు. సికింద్రాబాదు.

(Trupix) ఫ్రమియా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

జూపిటర్స్

"ఉత్తమ ఇల్లాలు"

[తెలుగు]

తా॥ జెమినీగణేశన్, కె. సావిత్రి, ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, బి. సరోజమ్మ, ఎమ్. కె. రాధ, తంగవేలు, ఎమ్. సరోజ & టి. వి. సరోజ, విష్ణు

దర్శకత్వం: ఎ. ఎల్. ఎస్. స్వామి. సంగీతం: టి. రామమూర్తి.

నేడు శుక్రవారము:

కమిన్వా సికింద్రాబాద్. రహల్ మహల్ హైదరాబాద్.

30-5-58 నుండి కమల్--హైదరాబాద్

(Cima) రాజశ్రీ విడుదల.

రాష్ట్రంలో అంటువ్యాధులు

హైదరాబాద్, మే 27

1958 ఏప్రిల్ నెలలో రాష్ట్రంలో కలరావ్యాధి బాగా తగ్గుముఖం పట్టినది. యీ నెలలో యీవ్యాధి మొత్తం 481 మందికి సోకగా 257 మంది మరణించారు. అంతకు ముందు నెలలో 1095 మందికి సోకి 448 మంది మరణించారు. కరీంనగర్, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, నిజామాబాద్, మెదక్, నల్లగొండ మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలలో యీవ్యాధి యెక్కువగా సోకింది హైదరాబాద్ నగరంలో అక్కడక్కడ చెదురుచెదురుగా సోకింది. ఇతరజిల్లాలలో కలరా లేదు. ప్రజారోగ్యశాఖసిబ్బంది 79224 మందికి కలరాటీకాలు వేశారు. వ్యాధి నిరోధించటానికి అవసరమైన అన్నిజాగ్రత్తలు తీసుకొనబడినవి. మశూచి:- ఏప్రిల్ నెలలో రాష్ట్రంలో మశూచివ్యాధి ఇంకా బాగా తగ్గింది. యీనెలలో యీవ్యాధి 2954 మందికి సోకగా 588 మంది చనిపోయారు. అంతకుముందు నెలలో వ్యాధి సోకినవారి సంఖ్య 2704, మరణాలు 539. యీవ్యాధి ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖ, ప. గో., కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరుజిల్లాలలో సోకినది. తూ. గో., వరంగల్, కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ, మహబూబునగర్, హైదరాబాదు జిల్లాలలోనూ, జంటనగరాలలోనూ అక్కడక్కడ సోకింది. ఇతర జిల్లాలలో యీవ్యాధిలేదు. మొత్తం 992879 మందికి టీకాలు వేయబడినవి. యిందులో 87766 ప్రాథమిక టీకాలు.

ప్లేగు: ఈ నెలలో రాష్ట్రములో ఎక్కడా ప్లేగువ్యాధిలేదు. క్రిమి సంహారక, మూషిక సంహారక కార్యక్రమాలు కొనసాగించబడినవి.

డిఫ్తీరియా: హైదరాబాద్ ఫీవర్ ఆసుపత్రిలో యీనెలలో 24 కేసులు చేర్చుకోబడినవి.

ఎంటెరిక్ ఫీవర్: హైదరాబాదులోని ఫీవర్ ఆసుపత్రిలో ఈ నెలలో 30 కేసులు చేర్చుకోబడినవి.

శీతజ్వరం:- ఈనెలలో విశాఖజిల్లాలో 158 మందికి శీతజ్వరం సోకింది ప్రజారోగ్య శాఖసిబ్బంది, అవసరమైన జాగ్రత్తలు తీసుకొన్నారు. ఈ నెలలో రెండు పెద్ద తిరునాళ్ళుజరిగినవి. అంటువ్యాధులు వ్యాపించకుండా తిరునాళ్లు ప్రశాంతంగా వెళ్ళిపోయినవి.

ఒరిస్సా శాసన సభ రద్దు చేయవలసిందిగా కోరాను

పత్రికా ప్రతినిధులకు హరేకృష్ణ మెహతాబ్ తెలివిడి

భువనేశ్వరమ్, మే 27

అసెంబ్లీని రద్దుచేసి తిరిగి ఎన్నికల జరిపించవలసినదిగా తాము గవర్నరుకు ఇచ్చిన సలహా శాసన సభలోని వివిధవర్గాలకు మరియు గవర్నర్‌కు నచ్చకపోవడంపై ఒరిస్సాముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ విచారాన్ని వెలిబుచ్చారు.

శ్రీ మెహతాబ్ జరిపిన పత్రికా సమావేశానికి మంత్రిమండలి సభ్యులంతా హాజరైనారు.

డాక్టర్ మెహతాబ్ ఇలా తెలిపారు: సరిగా అభివృద్ధిచెందని ఒరిస్సా లాంటి రాష్ట్రం నిరంతరం రాజకీయ వివాదాలకు ఆలవాలంగా ఉండటము వాంఛనీయం కాదు. ఇందువల్ల పరిపాలన బలహీనమై అమలు జరుపుచున్న అభివృద్ధి ప్రణాళికలకు భంగంవాటిల్లకలదు. ఈ పరిస్థితులలో తిరిగి అసెంబ్లీకి ఎన్నిక జరిపించడం అవసరమని నేను గవర్నర్‌కు సూచనచేశాను కాని ఈ సూచన ఎవరికీ అంగీకారం కాలేదు.

శాసనసభలో ఎం.ఎల్.ఎ. ఆశ్రయం

పాట్నా, మే 27

అక్టోబర్‌పూర్ సమ్మె సందర్భంలో పోలీసులకు అవసరమై ఇంతవరకు పట్టుబడకుండా ఉన్న కేదార్ దాస్ ఎం. ఎల్. ఎ. (కమ్యూనిస్టు) శాసన సభలో ఆశ్రయం తీసుకొన్నాడు. ఈతనువిహార్ మంత్రిమండలిపై ప్రతిపాదింపబడిన అవిశ్వాస తీర్మానపు చర్చలోపాల్గొని పోలీసులవశంకాగలడని చెప్పబడుచున్నది. అసెంబ్లీ ఆవరణలో ఏ శాసన సభ్యుని అరెస్టు చేయుటకు వీలు లేదని ఒకనియమం కలదు.

ప్రొఫెసర్ జాన్ వ్వే మురవ జన్మదినోత్సవం

హైదరాబాద్, మే 27

హైదరాబాద్- సికింద్రాబాద్ నగరాలలోని వివిధ మహారాష్ట్ర సంస్థలు 28 వ తేదీన ప్రొఫెసర్ కార్వే మురవ జన్మదినోత్సవాన్ని జరుపుకొంటాయి ఈ సందర్భంలో రామ్‌కోట్‌లోనితిలక్ మెమోరియల్ హాలులో పండిత్ వినాయక్‌రావు ఎం. పి. అధ్యక్షతనసాయంత్రం 6 గంటలకు బహిరంగసభ జరుపబడుతుంది.

సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రయినింగ్ కోర్సు పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 26

1958 ఏప్రిల్‌లో జరిగిన సెకండరీ గ్రేడ్ బేసిక్ శిక్షణ (రెండేండ్లకోర్సు) పరీక్షలో ఈ క్రింది నంబర్లుగలవారు కృతార్థులైనారు.

1 3 4 6 9 10 13 14 15
16 17 18 19 20 21 24 25
26 28 30 31 33 34 36 37
38 39 40 41 42 43 44 45
46 47 48 49 50 51 52 53
54 55 56 57 58 59 60 62
63 64 65 66 67 68 69 70
71 72 73 74 75 76 78 79
80 81 82 83 84 85 86 87
88 89 90 91 92 93 94 95
96 97 98 99 100 2 3 4 5
6 7 8 9 10 12 13 14 15
17 18 22 23 24 26 27 28
29 30 34 35 36 37 38 39
40 41 42 43 44 45 46 49
50 51 52 53 54 55 56 57
58 59 61 62 63 64 65 66
67 68 69 70 71 72 73 74
75 76 77 78 79 80 81 82
83 84 85 87 88 89 90 91
92 93 94 95 96 97 98 99
200 1 2 3 4 5 6 7 8 9 10
11 12 13 14 15 16 17 18
19 20 21 22 23 24 25 26
27 28 30 31 32 33 35 36
37 38 39 41 42 44 46 47
48 49 50 51 52 53 54 56
57 58 60 62 63 64
67 68 69 73 75 76 77 78
79 82 84 85 86 87 89 90
91 92 93 94 95 96 97 98
99 300 1 3 5 6 7 8 9 10
11 12 15 16 17 18 19 20
21 22 23 24 25 27 28 29
31 34 36 38 39 41 42 43
44 49 50 51 52 53 54 57
62 63 65 66 68 73 74 76
78 79 80 81 83 84 85 86
87 88 93 94 95 97 98 99
400 1 2 3 4 5 6 8 9 10 12
13 14 15 16 18 19 20 21
22 23 24 25 26 27 28 29
30 31 32 33 34 37 38 40
41 43 44 45 46 47 49 50
51 53 54 55 56 58 59 60
61 62 64 65 66 67 70 76
77 78 80 81 83 89 90 91
93 96 99 500 1 3 4 5 7 8
9 11 12 16 17 18

(స్థలాభావం వలన కేవలం థియరీలేక ప్రాక్టికల్స్‌లోమాత్రమే ప్యాసైనవారి వివరాలు యివ్వలేదు.)

గ్రూపు విధానం క్రింద కంప్లీటు చేసినవారు:

521 24 26 27 28 32 34
38 41 43 48 55 57 58 60
61 66 67 69 70 71 74 84
85 86 87.

ఒక సంవత్సరం కోర్సు

1 3 5 6 7 9 10 12 13 15
16 17 19 24 25 26 27 31
32 33 34 36 37 38 39 40 41
43 44 46 47 48 49 50 51
52 53 54 55 56 57 58 59
60 61 63 65 67 68 69 70
73 74 75 77 78 80 81 82
83 84 85 86 87 89 90 91
92 93 94 95 96 98 99 100
101 2 3 4 5 6 7 8 9 10 11
12 13 14 15 16 17 19 20
21 24 25 26 27 28 30 31
32 34 36 37 38 39 40 41
42 43 44 46 47 48 49 50
51 53 54 55 56 58 59 60
62 63 64 65 66 67 68 70
71 72 73 75 76 77 79 80
82 83 84 85 86 87 88 89
90 91 93 94 95 96 98 99
200 1 3 4 5 6 7 8 9 10 11
12 14 15 17 18 19 20 22
23 24 25 26 27 28 29 31
32 33 34 35 36 37 38 39 42
43 45 47 49 51 52 53 54
55 56 60 61 62 63 64 65 67
68 69 71 72 73 74 75 76
77 78 79 80 81 82 83 84
85 86 87 88 89 90 91 92
93 94 95 96 97 98 99 300
1 2 3 4 5 6 7 8 9 10 11 12
13 14 15 16 17 18 19 20
21 23 24 25 26 27 28 29
31 32 33 34 35 36 37 38
39 41 42 43 45 46 47 48
49 50 51 52 53 54 55 56
57 58 59 60 61 64 66 67
68 69 72 73 75 76 77 78
79 80 81 82 83 84 85 86
87 88 89 90 91 92 93 94
95 96 97 98 99 400 1 2 3
4 5 6 7 8 9 10 11 12 13
14 16 17 18 19 20 21 22
23 24 25 26 27 28 29 30
31 32 33 34 36 37 38 39
40 41 42 43 44 45 46 47
48 49 50 51 52 53 54
55 56 57 58 59 60 61
63 64 65 66 68 70 71

ప్రెసిడెంట్ ఫౌన్‌టెన్ పెన్

72 73 74 75 76 77 78
79 80 81 82 83 84 86 87
88 89 90 91 92 93 94 95
96 97 98 99 501 2 4 7 8
9 10 11 12 14 15 17 18
19 21 22 23 24 25 26 27
30 31 32 33 34 36 37 38
39 40 41 42 43 46 47 51
52 53 54 55 56 58 59 60
61 62 64 65 67 68 69 70
71 72 73 75 76 77 78
79 80 81 82 83 84
87 88 89 90 91 92
93 94 95 96 98 99 600
1 4 5 6 7 8 9 11 13 14 15
16 17 18 19 20 21 22 23
24 25 26 27 28 29 30 32
33 34 35 36 37 38 39 41
42 43 44 45 46 47 50 51
52 56 57 58 59 60 61 62
63 64 65 66 67 69 70 71
72 73 76 77.

థియరీలో మాత్రమే ప్యాసయిన వారు: 79 133 45 92 371.

ప్రాక్టికల్స్‌లో మాత్రమే ప్యాసయినవారు: 2 4 8 11 14 18
20 21 22 23 28 30 35 45
62 64 66 71 72 88 97
118 22 23 29 35 52 57
61 69 74 78 81 97 202
13 16 21 30 40 41 44 46
50 57 58 59 66 70 322
30 40 44 62 63 65 70 74
435 62 67 69 85 503 5
6 13 16 20 28 29 35 44
45 48 49 50 57 63 66 74
97 602 3 10 12 31 40
48 49 53 54 55 68 74.

ప్రాంతీయభాషాడిపార్టుమెంటల్ పరీక్షలు

హయ్యర్ గ్రేడ్

హైదరాబాద్, మే 27

1958ఏప్రిల్‌లో జరిగిన ప్రాంతీయ భాషల హయ్యర్ గ్రేడు డిపార్టుమెంటల్ పరీక్షలలో దిగువవారు ఉత్తీర్ణులయినారు.

తెలుగు:- 1,2,3,5,7,8,17,20.

మరాటీ: 12, 18.

లోవర్ గ్రేడు

తెలుగు:- 1 3 5 8 10 12 15
23 27 34 35 37 38 43 44
47 49 54 56 58 60 61 63
64 65 66 68 69 70 72 74
75 79 80 82 83 84 90 94
97 98 99 100 101 106 122
125 133 137.

మరాటీ:- 109 112 113.

హయిద్రాబాద్ ప్రాంతీయచేనేత మహాసభ

సికింద్రాబాద్, మే 26

హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘ కార్యాలయంలో కేంద్ర చేనేత సహకార సంఘాధ్యక్షులు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతన హైదరాబాద్ ప్రాంతీయ మహాసభ 23 వ తేదీన జరిగినది. ఈమహాసభలో ఆంధ్రప్రదేశ్ చేనేత విభాగం డైరెక్టర్ శ్రీ సి. జోసఫ్ రెడ్డి రిజర్వు బ్యాంకు ప్రతినిధిగా డాపాల్గొన్నారు. హైదరాబాదు, మెదక్ జిల్లాలకు సంబంధించిన ప్రాథమిక చేనేత సహకార సంఘాల ప్రతినిధులు చేనేత కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సభాధ్యక్షులు చేనేత పరిశ్రమ క్లిష్టపరిస్థితి గుడ్డలస్టాకును అధికంగా విడుదలచేయడానికి రిబేటు రూపాయి ఒక్కంటికి 12 నయాపైసలు ఇవ్వడం ఇట్టి పద్ధతినే ఇన్నాళ్ళవరకు సాగించి సహకార సంఘాలను బలపరుచుకోవాలని కోరిరి.

ఆతరువాత జోనల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షులు శ్రీ చెన్నజ్ఞానోజీ అధ్యక్షత వహించారు శ్రీ జోసఫ్ రెడ్డి ప్రాథమిక సంఘాలకు ధోరణవలసిన అప్పులవిషయములో ప్రత్యేక శ్రద్ధవహించవలసినదనీ ఆయా జిల్లాలకు సంబంధించిన డిప్యూటి రిజిష్ట్రారులకు తెలిపినామనీ అప్పు రిబేటు లభించుటకు అనుకూల వాతావరణాన్ని కల్పించగలమని చెప్పియిచ్చారు.

హెచ్చువ్యాపారకులు

గుజ్జా బుచ్చయ్యగారి

సంకలేశంకమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం 4941

హైదరాబాదు, మే 27

120-పౌండ్లు, వల్లా ఒక్కంటికి

పొడ్డుబియ్యం	48-0-0	51-0-0
నెంబర్లు కొ॥	51-0-0	58-0-0
సాంబర్లు కొ॥	60-0-0	64-0-0
సాంబర్లు పా॥		
మూకలు	25-0-0	35-0-0
వరంగల్ సాం॥కొ॥	62-0-0	66-0-0
కందులు పెద్దవి	47-0-0	49-8-0
కందులు చిన్నవి	42-0-0	44-0-0
మినుములు	58-0-0	58-12-0
సెనగలు	40-8-0	41-0-0
పెల్లం	35-0-0	40-0-0
పెసర్లు కొత్తవి	58-0-0	60-0-0
తెల్లజొన్నలు	83-0-0	86-0-0
ఎర్రజొన్నలు	80-0-0	81-0-0
సిరపకాయలు	140-0-0	175-0-0
పసుపు	48-0-0	50-0-0
పుల్లిగడ్డ కొ॥	8-0-0	18-0-0
చింతపండుకొ॥	35-0-0	44-0-0
చింతపండు పా॥	20-0-0	24-0-0
నల్లవలువులు		
తెల్లనువ్వులు	100-0-0	116-0-0
బోధన్ శక్కర	(సం॥18)	107-8-0
పెద్దకందిపప్పు	61-0-0	64-0-0
చిన్నకందిపప్పు	58-0-0	60-0-0
సెనగపప్పు	48-0-0	48-8-0
పెసరపప్పు	78-0-0	85-0-0
మినుపపప్పు	72-0-0	78-0-0
లంకపిండి	49-0-0	50-4-0
ఆముదాలు		58-8-0

12 పౌండ్ల మణుగు

అల్లం	3-8-0	4-0-0
మొల్లిగడ్డ	5-8-0	8-0-0
పల్కు నూనె		15-6-0
ఆలుగడ్డలు	5-4-0	5-8-0

మేలురకముల గ్వాలియర్ రాయన్ ఫాబ్రిక్స్‌నే కోసండి.

సూటింగ్స్ & బనీయన్లలో ప్రత్యేక సూపర్ డిజైనులు

ఆర్. పెంటోజి

కొత్తరకములు.

గ్వాలియర్ రాయన్ సిల్కు మాన్యుఫాక్చరింగ్ (WVG) కంపెని లిమిటెడ్

ఇల్లావుద్దీన్ బిల్డింగ్ కాస్టు ఫీసు ఎదుట, పత్తర్‌గట్టి, హైదరాబాద్.

(A. A.

ది వర్మా ఫార్మసి ప్రై. లిమిటెడ్ పూనా-2

డెఖ్‌జాల్

ఇది పల్లులకు శ్రేష్ఠమైన మందు. ఇది ఇండ్ల యందు తప్పని సరిగా ఉండవలసినఔషధరాజము- నల్లులను నాశనము చేయును. ఒకసారి దీనిని వాడిన దీని ప్రయోజనము మీకే తెలియును.

ప్రతిచోట అమ్మబడును.

రేపే సా॥ 6-30 గం॥ విడుదల.

ముక్తి ఫిలిమ్స్ వారి

సౌరాట్ చంద్రగుప్త

తా॥ భారత్‌భూషణ్- నిరూపరాయ్- లలితపవార్-

చిత్రటాకీస్ - సికింద్రాబాద్.

Trupix. శ్రీ సినికార్పొరేషన్, విడుదల

8 వ సంయుక్తవారము.

పొన్నలూరి బ్రదర్స్ వారి.....

శోభ

పూర్ణా తలీజ్

నటనలు: అంజలీదేవి...ఎన్.టి.రామారావు...రాజసులోచన...ముక్కామల...రేలంగి

రీగల్ టాకీస్ & చిత్ర టాకీస్ & మార్కండేయ

హైదరాబాదు. సికింద్రాబాదు. వరంగల్.

(CIMA) పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

సూపర్ పిక్చర్స్ వారి

* నయా పైసా *

తారాగణం: జానీవాకర్, చాంద్ ఉస్మాని, కృష్ణకుమారి, ఆగా, పద్మి, కాంచనమాల, నాదిర.

జమ్‌ఖుడ్ మహల్ & ప్లాజా

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు, రేపు సా॥ 3-30 గం॥ ఆటలసమయములు:

ప్రత్యేక మ్యాటిని. 6-30, 9-30 గం॥

త్వరలో వస్తున్నది: పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్.

మ్యూజికల్ పిక్చర్స్ రిలీజ్

శుక్రవారం (30-5-1958) విడుదల

శ్రీ శక్తి ఫిలిమ్స్ వారి

హౌరాబ్రిడ్జి

తా॥ మధుబాల- అశోక్‌కుమార్- మదన్‌పురి- సుందర్ కృష్ణకాంత్- ఇంద్రరాజ్.

సంగీతం: ఓ. పి. నాయర్. నిర్మాతదర్శకులు: శక్తి సామంత.

రాయల్ హైదరాబాద్. లిబర్టి హైదరాబాద్.

Trupix జనరల్ పిక్చర్స్ రిలీజ్

వివేక్ పర్ధిని ఉన్నతపాఠశాల

హైదరాబాద్-(ద)

పాఠశాల 1958 సం॥ జూన్ 2 వ తేదీన తెరువబడును. V నుండి X వరకు (హైస్కూలు సి ఇంగ్లీషు, మరాఠి మీడియంలో) మరియు VII నుండి XI వరకు (మల్టిమర్పస్ విధానము- ఇంగ్లీషు, మరాఠి మీడియంలో) క్లాసులకు ప్రవేశము 1958 సం॥ జూన్ 2 తేదీ నుండి ప్రారంభమగును. తెలుగు, మరాఠి, కన్నడం, ఉరుదు, అండ్ తమిళము ప్రథమ భాషగా విద్య బోధించుటకు ఏర్పాట్లు చేయబడినవి.

సం॥ యం. వి. షాచి.

హెడ్ మాస్టరు.

30-5-58 శుక్రవారం సా॥ 2-30 గం॥

గొప్ప విడుదల.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

* వీరప్రతాప్ *

[తెలుగు]

తా॥ శివాజీగణేశన్- పద్మిని- కన్నాంబ- నంబియార్- తంగవేలు- రాగిని- హెలన్.

దర్శకత్వం:- టి. ప్రకాశరావు.

సంగీతం:-

దీపక్ మహల్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

తదుపరి మార్పు:- రాజరాజేశ్వరి- వరంగల్, నవయుగ రిలీజ్.

(Trupix)

విజయవాడలో నూతనముగా నిర్మించిన నవయుగ రిలీజ్ వారు జరుపుకొనుచున్నది:

బి. ఏ. యస్. ప్రొడక్షన్స్

పెంచులక్ష్మి

శతదినోత్సవ సందర్భమున ఆర్టిస్టులు నిర్మాత, దర్శకులను. రెండు థియేటరుల యందు రేపు రెండు ఆటలలో చూడవచ్చును

తా: నాగేశ్వరరావు, అంజలిదేవి, రంగారావు, రేలంగి, ఎ. వి. సుబ్బారావు, పుష్పవల్లి, సంధ్య, ఇ. వి. సరోజ గుమ్మడి.

దీపక్ మహల్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

ప్యారడైజ్ టాకీసులో. నేడు రేపు ఉ॥ 10 గం॥ నుండి సా॥ 1-0 గం॥ వరకు. రు. 3--6-0 & 2-4-0 తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు రాజరాజేశ్వరి వరంగల్.

[Cima] నవయుగ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

గురువారం, మే 29

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ). 7-00 తె-వా, 7-15 టి. సులోచనా:వీణ 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్ (భ) 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రాగధ్వని (భ), 12-50 మ-హి, 1-00 మహిళామండలి (మద్రాసునుండి కేలే), 1-30 వాద్యగోష్ఠి 1-50 తె-వా, 2-00 సుగమసంగీత్(భ) 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 రాజాజీ కట్టుకథలు ప్రసంగము, 7-45 రాగం,తానం,పల్లవి ఎం,ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ (విజయవాడ నుండి కేలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 ఆంధ్రదేశపు జానపద గేయాలు (విజయవాడ నుండి కేలే), 8-55 ప్రకటింపబడును, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము, 'నాగుబాము' రచన: పి.వి. రాజమన్నార్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

867.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని: (ఎ.భ), 7-00 తె-వా, 7-15 కె. ఎస్. నారాయణ అయ్యంగార్: గోటువాద్యం (ఎ.భ). 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 మహిళామండలి (మద్రాసునుండికేలే), 1-30 శాస్త్రీయ సంగీతము (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు,6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రాజాజీ కట్టుకథలు ప్రసంగము (హైదరాబాద్ నుండి కేలే) 7-45 రాగం, తానం, పల్లవి ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ. అన్నవరపు రామస్వామి: వయొలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం, అన్నవరపు గోపాలం: ఘట్టం, 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 ఆంధ్రదేశపు జానపద గేయాలు 8-55 విరామ సంగీతము 9-00 అం- వా, 9-15 సుగమ్‌సంగీత్ (ఎ. భ), 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము నాగుబాము, నాటిక, రచన: పి. వి. రాజమన్నార్ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

కార్యకర్తలే కాంగ్రెసు సంస్థకు వెన్నెముక

బషీరాబాదు మండల కాంగ్రెసు కార్యాలయాన్ని ప్రారంభిస్తూ హోంమంత్రి ఉద్బోధ

తాండూరు, మే 27

రాష్ట్ర హోంమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి శనివారంనాడు బషీరాబాద్ మండలకాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి ప్రారంభోత్సవం కావిస్తూ కాంగ్రెసు కార్యకర్తల బాధ్యతలను వివరించి కాంగ్రెసు సంస్థకు కార్యకర్తలే వెన్నెముకవంటి వారన్నారు.

మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. మాణిక్‌రావు శ్రీ కొండా వెంకట రంగారెడ్డిని ఆహ్వానించి ఊరేగింపుగా మండలకమిటీ కార్యాలయానికి కొంపోయారు.

శ్రీ రంగారెడ్డి కాంగ్రెసు ప్రజాశ్రేయస్సు కోసం పనిచేయాలనీ, కార్యకర్తలు తమ బాధ్యతలను గుర్తించినాడే ఆకృషి జరుగగలదనీ అన్నారు కాంగ్రెసునుబలపరచడంలో, కాంగ్రెసును వ్యాప్తి పరచడంలో ప్రధాన వ్యక్తులుగా కార్యకర్తలు గురుతర బాధ్యతనిర్వహించాల్సినవారు కావున వారిపై ఉంచిన బాధ్యతలను నిర్వహించడంలో వారెంతమాత్రం వెనుకాడరాదని శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఉద్బోధించారు.

గ్రామ పంచాయత్ కమిటీ హోంమంత్రికి స్వాగతపత్రం సమర్పించింది. బషీరాబాద్ ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులలో ఉన్నందున సరైనసౌకర్యాలు కల్పిస్తే సరిహద్దు ప్రాంతాలకు సమూహాగా అభివృద్ధికాగల అవకాశంఉన్నదని స్వాగతపత్రంలో పేర్కొనబడింది

మండల కాంగ్రెసు కమిటీవారు హోంమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి గౌరవార్థం డాన్ బంగాలో విందుతీర్చారు. (ఎ-ఎస్-ఎస్)

గ్రామవార్తలు

కరీంనగరం విద్యుచ్ఛక్తివారి వింత చర్య

కరీంనగరం, మే 27

కరీంనగరం పట్టణంలో విద్యుచ్ఛక్తి శాఖవారు తమ యిష్టం వచ్చినట్లు ప్రవర్తించుచున్నారు.

రామ్‌గుండం నుండి విద్యుచ్ఛక్తి సప్లయి అయిన సందర్భంనుండి పట్టణ ప్రజలు దీనివల్ల అనేక కష్టాలకు గురి అవుతున్నారు

ప్రతినెల తరువాత ప్రతి యింటికి కర్చుఅయిన విద్యుచ్ఛక్తికి డబ్బు చెల్లించాల్సిందిగా బిల్లులుఅందించాల్సి వుంటుంది. తర్వాత బిల్లుఅందినప్పటికి కూడా ప్రజలు డబ్బు చెల్లించకపోయిన చో ఒక నెల చూచి లైటువైర్ త్రెంచివేయాల్సి వుంటుంది. కాని ఆ విధంగా చేయకుండానే ఒకే తడవ ప్రతియింటి లైటు కనెక్షన్‌ను త్రెంచి వేస్తున్నారు.

గత ఏప్రిల్ నెలలో ఎవ్వరికీబిల్లులు యివ్వలేదు. ఏదిలేకుండానే ఒకేతడవ 28-5-58 రోజున విద్యుచ్ఛక్తి శాఖ వారు మొత్తం 187 ఇండ్ల వైర్స్‌ను త్రెంచివేశారు. దీనివల్ల పట్టణ ప్రజలలో ఆందోళన ప్రారంభమైంది.

.....

ప్రతిలభశాసూవన ప్రారంభోత్సవం

కొంగరరావిర్యాల, మే 27

మాగ్రామములో గ్రామసేవాసహకార సంఘము తరపునుండి నూతనముగా ప్రసూతిశాలభవనము నిర్మించబడెను. అట్టిభవనమునకు ది. 17-5-58 సాయంత్రము 5 గంటలకు గౌ॥ శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి గారి కరకమలములద్వారాప్రారంభోత్సవం జరుపబడెను. గౌ॥ శ్రీ మెహదీనవాజ్ జంగ్ సహకార శాఖామాత్యులు అధ్యక్షత వహించిరి. సమావేశం శ్రీ డి. ఆర్. లక్ష్మీనరసయ్య ఎమ్. ఎల్. ఎ. స్వాగతోపన్యాసంతో ప్రారంభమాయెను. రాజబహద్దుర్ డాక్టర్ కె. ఎస్. వాజ్పేయి, సుమిత్రాదేవి ఎమ్. ఎల్. ఎ ప్రభృతులు మరియు జిల్లా అధికారులు, తాలూకా అధికారులు అనధికారులు పెక్కుమంది ఇందు పాల్గొనిరి. ఈ సమావేశానికి దాదాపు మూడువేలమంది ప్రజలుహాజరైనారు. ముఖ్యమంత్రిగారు శ్రీ మెహదీనవాజ్ జంగ్ గారు అన్నివిధముల మా గ్రామ ప్రజలకు చేదోడు వాదోడుగా నుండగలమని వాగ్దానము చేసిరి. "మిస్ డి. ఎల్లేశా" సహకారము గురించి ఉపన్యసించెను. శ్రీ ఎం.సి శర్మ ప్రెసిడెంట్ గారు ధన్యవాదములు అర్పించిరి. సాయంత్రము గ్రామప్రజలసహాయార్థం వేయిమంది పేదప్రజలకు అన్నదానము చేయబడెను.

దొడ్లవరదారెడ్డి మెమోరియల్ టోర్నమెంట్సు

బుచ్చిరెడ్డిపాలెం, మే 27

శ్రీ దొడ్ల వరదారెడ్డి మెమోరియల్ టోర్నమెంట్సు ఈ నెల 17 వ తేదీ మొదలు 20 వ తేదీ వరకు జరిగినవి. 20వ తేదీన జరిగిన బహుమతి వితరణ సభకు శ్రీ డి. విజయం (ఆర్. ఎస్.ఆర్.ఎం. హైస్కూలు హెడ్మాస్టరు) అధ్యక్షతవహించిరి. శ్రీ వాకాటి పెంచలరెడ్డి ఉపన్యసించిరి. శ్రీ డాక్టరు పి. సీతారామరావు బహుమతులు పంచిపెట్టిరి. సహాయ కార్యదర్శి శ్రీ టి.వి. రాఘవాచారి వందన సమర్పణ జాతీయ గీతములతో సభముగిసినది.

ఆటల పోటీలలో గెలుపొందిన వారు వీరు:

(1) వాలీబాల్ (ఆరుగురు)స్పోర్ట్స్ యూనియన్ క్లబ్- గుంటూరు, (2) వాలీబాల్ (యిద్దరు) జె.యస్. రెడ్డి మెమోరియల్ టీము- నెల్లూరు, (3) బ్యాడ్మింటన్ (ఐదుగురు)ఆన్ ఇంగ్లీష్ కోచ్ ఫ్యాక్టరీ-మద్రాసు,(4)బ్యాడ్మింటన్ (ఇద్దరు) సదరన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్-మద్రాసు, (5) చెడుగుడు (ఆరుగురు) సింహపురిరిక్రియేషన్ క్లబ్ నెల్లూరు, (6) క్యారమ్స్ (ఒకరు) శ్రీ పి. అప్పారావు- గుంటూరు, (7) క్యారమ్సు (ఇద్దరు) గుంటూరు రిక్రియేషన్ క్లబ్- గుంటూరు.

.....

గడ్డి కరువు

మహబూబ్‌నగరం, మే 27

మహబూబునగరం తాలూకా గ్రామాలలో అంతటా పశువులకు గడ్డి కరువు యేర్పడినది. యిప్పుడే పల్లెటూర్లలో రూపాయి పావలాకు ఒక గడ్డిమోపు దొరుకుటకూడ దుర్లభమైనది.

పోలీస్ స్టేషన్‌లో జోరబడి ఒకర్ని విడిపించుకొనిపోయిన సంఘటన

డోర్నకల్, మే 27

డోర్నకల్‌లోని పోలీస్ నాకాలో ఈనెల 20వ తేదిన 50 మంది ప్రవేశించి ఒక దర్యాప్తు సందర్భంగా పోలీసులు పట్టుకొనివచ్చిన యాకూబ్ అను నాతని విడిపించుకొనిపోయినారు. వీరు పోలీస్ స్టేషన్ ఆస్తికి ఎట్టి నష్టాన్ని కలిగించడంగాని లేక ఎవరిపై దౌర్జన్యం జరిపించడంగాని చేయలేదు.

సంజామలలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

సంజామల, మే 27

కర్నూలుజిల్లా సంజామల జాతీయ విస్తరణ సేవాకేంద్రమువారి ఆధ్వర్యాన సంజామల గ్రామములో 17 వ తేదీనుండి 19వ తేదీవరకు వ్యవసాయానుబంధ విషయములలో ప్రథమ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము నిర్వహింపబడినది. శిబిరములో 53 మంది రైతులు శిక్షణ పొందారు. వారిలో 19 మంది గ్రామ పంచాయతీ సభ్యులు కలరు. శిబిర నిర్వహణము నకుగాను ప్రజలు రూ. 280/-లు విరాళంగా ఇచ్చారు. బ్లాక్ డబ్బు ఖర్చు చేయకనే, పూర్తిగా ప్రజల విరాళములతోనే శిబిరము నిర్వహింపబడినది.

17వ తేదీ ఉదయం బ్యాండువాద్యములతో శిబిర శిక్షితులతో సంజామల గ్రామం ముఖ్యవీధులలో ఊరేగింపు జరిపారు. తదుపరి శ్రీ తోటయాగంటి రెడ్డి (పంచాయతీ ఉపాధ్యక్షులు) జాతీయపతాకమును ఆవిష్కరించారు. శ్రీమతి యస్. సరోజిని ప్రసాద్ (సాంఘిక విద్యాకార్యనిర్వాహకురాలు) జాతీయ గీతమును పాడారు శ్రీ పెండేకంటి చిన్న సీతారామయ్య (శిబిర శిక్షితుడు)చే శిబిర ప్రారంభోత్సవము గావింపబడెను.

తదనంతరం శ్రీ రాజనంపల్లె రామకృష్ణమూర్తిరావు అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. శ్రీ గుండాల రామకృష్ణయ్య (సాంఘిక విద్యాకార్యనిర్వాహకుడు) శిబిర ఉద్దేశములను గురించి ఉపన్యసిస్తూ ప్రజల దృక్పథంలో మార్పుతీసుకొని రావాలనియు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనియు, కష్టించి పనిచేసి స్వయం సహాయంమీదనే వారు ఆధారపడి ఉండునట్లు చేయాలనియు, వారిలో సహకారభావాన్ని కలిగించాలనియు, గ్రామ నాయకత్వాన్ని రూపొందించాలనియు ఉపన్యసించిరి. గ్రామస్థులలో అభివృద్ధిపట్ల ఆసక్తిని చైతన్యాన్ని కలిగించాలనిరి. శిక్షితులు తాము ఆధునిక వ్యవసాయ పద్ధతుల నవలంబించుటయేగాక, తమగ్రామాలలోని యితర రైతులకు ఆ విధానాలను వివరించే బాధ్యతను స్వీకరించాలని ఉద్బోధించిరి.

శ్రీయల్. శంకరరెడ్డి (వ్యవసాయశాఖ విస్తరణోద్యోగి) ఆధునిక వ్యవసాయ పద్ధతులను గురించి ఉపన్యసిస్తూ రైతులు తొన్న, వరి, ప్రత్తి మొదలైన మేలిరకపు విత్తనాలను ఉపయోగించాలనియు, ట్రాక్టర్లు ఉపయోగించి బంజరు భూములను సాగులోనికి తీసుకొని రావలెననియు, ఆధునిక వ్యవసాయ పరికరములను ఉపయోగించవలెననియు, ప్రభుత్వమువారు మంజూరు చేయుచున్న తక్కావీ సుదాలను సద్వినియోగపరచుకొని, సకాలములో వాపసు చెల్లించాలనిరి.

మరునాడు డాక్టర్ పి.మధుసూదన అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. డాక్టర్ బి. లక్ష్మణరావు, జిల్లా పశువైద్యశాఖాధికారి పశుపోషణ, పశుసంపద, రోగనివారణముల గురించి ఉపన్యసించిరి. వారు పాడిపంటలు రెండూ పశువులపై ఆధారపడునవియు, మనదేశములో పశుసంఖ్య ఎక్కువేకాని పాడి ఎక్కువలేదనియు, ప్రతి గ్రామానికి ఆబోతుతోడె ఉండాలనియు పలికిరి.

శిబిర శిక్షితులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ పి. జనార్దన సింగ్ (పశువైద్య శాఖ విస్తరణోద్యోగి) ఉచిత రీతిని సమాధానమిచ్చిరి.

నేటి మధ్యాహ్నం జరిగిన బహిరంగసభకు శ్రీ బి. వి, నాగిరెడ్డి (గిద్దలూరు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు) అధ్యక్షత వహించిరి. అధ్యక్షుడు ట్రాక్టర్లను రైతులకు సకాలంలో సరఫరా చేయవలసిందిగా కోరారు.

ఆ మరునాడు శ్రీ పి. వెంకటేశ్వరరావు నాయుడు (బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు) అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. శ్రీ ఆర్. రామమోహనరావు (బ్లాక్ సూపర్‌వైజర్) చిన్న నీటి వనరులు, వాని నిర్మాణం, ఉపయోగం మున్నగు సమస్యలను గురించి ఉపన్యసించిరి.

శ్రీ పి. కోటీశ్వరరావు (తాలూకా విద్యాశాఖాధికారి) పంచవర్ష ప్రణాళికలను గురించి ఉపన్యసిస్తూ, గ్రామ ప్రజల ఆర్థిక స్థితిమతను అభివృద్ధి చేసేందుకుగాను ప్రణాళిక ఉద్దేశింపబడినదనియు, మొదటి ప్రణాళికలో వ్యవసాయమునకు ప్రాధాన్యమివ్వబడినదనియు, రెండవ ప్రణాళికలో పరిశ్రమల తర్వాత వ్యవసాయమునకు ప్రాధాన్యమివ్వబడినదనియు ప్రజలు ప్రభుత్వంకలిసి కృషి చేయాలనియు, ప్రజలు స్వార్థం విడనాడి గ్రామాభివృద్ధికి పాటుబడాలనిరి.

తదుపరి శ్రీ బి. రామకోటయ్య (తాలూకా వ్యవసాయ శాఖాధికారి) భూసారమును గురించియు, రసాయనిక ఎరువులను గురించియు, పచ్చి ఆకు ఎరువులను గురించియు, ఉపన్యసించిరి.

శిబిర సందర్భమున ప్రతిరోజు ఉదయము క్రమదానముద్వారా రోడ్డును నిర్మించిరి. ఆటల పోటీలు కూడా జరిగినవి.

పరిపాలనా సంబంధమైన సమస్యలు

ధైర్యంగా ఎదుర్కొనాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి సలహా

మౌంట్ ఆబు, మే 27

ఇక్కడ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల ఐదవ సమావేశానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా ప్రారంభోత్సవంచేస్తూ వ్యవసాయోత్పత్తుల హెచ్చింపు ఉన్నిసాధన సంపత్తిని సక్రమంగా వినియోగించుకొనడంగూర్చి పరిపాలన ఎదుర్కొనవలసి వస్తున్న సమస్యల ధైర్యంగా ఎదుర్కొనాలని సలహా ఇచ్చారు.

ఫైనాన్స్ కమిటీ సిఫారసుల ప్రస్తావిస్తూ పరిపాలనలోగల లోపాలు సవరించాలని అన్ని స్థాయిలలో పొదుపును సాధించాలని కోరారు. సమర్థత ఏ విధంగాను దెబ్బతినకుండా చూడవలసిన అవసరం కలదన్నారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయ పరచాలన్నారు.

ప్రజాస్వామిక వికేంద్రీకరణగూర్చి బల్వంతరాయ్ మెహతా కమిటీచేసిన సిఫారసులపై వీని అమలుకు వివరాలు సిద్ధంచేయవలసి ఉన్నదన్నారు. ప్రజల సమస్యల అవగాహన చేసుకొని సానుభూతితో వాని పరిష్కారానికి తోడ్పడాలని అన్నారు.

19వ తేదీన సంగీతపుపోటీ ఏర్పాటు చేయబడెను. తర్వాత పశుప్రదర్శనము జరుపబడెను,

శిబిర నిర్వహణ సందర్భమున మూడు రాత్రులలోను, సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయబడెను. మొదటిరాత్రి సంజామల ప్రాథమిక పాఠశాల బాలికలచే జానపద నృత్యము, కోలాటము ప్రదర్శింపబడెను. తర్వాత సంజాముల నవజవాన్ కిసాన్ క్లబ్ సభ్యులచే "వరకట్న నిషేధము"ను నాటకము ప్రదర్శింపబడెను. రెండవనాటి రాత్రి గిద్దలూరు చెంచునాట్య మండలి వారిచే చెంచునాటకము ప్రదర్శింపబడెను. మూడవనాటి రాత్రి తోలుబొమ్మలాట ప్రదర్శింపబడెను.

19వ తేదీ సాయంకాలము జరిగిన బహిరంగసభకు శ్రీ పెండేకంటిచిన్న సీతారామయ్య అధ్యక్షత వహించిరి. సభలో డా॥ పి. మధుసూదనరావు, శ్రీ యస్. సూర్యనారాయణరెడ్డి (గ్రామసేవకుడు) ఉపన్యసించిరి. శ్రీమతి పి. లక్ష్మీమధుసూదనరావు పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిరి

సెంట్రల్ రైల్వే

నోటీసు

1958 జూన్ 1 నుండి నెం. 483 పటిల్ సనత్‌నగర్ నుండి సికింద్రాబాద్‌కు గాక హైదరాబాద్‌కు కాడ్‌లైన్ మీదుగా ఈక్రింది సమయాలప్రకారం నడచి హైదరాబాద్‌లో ఆగిపోతుంది.

సనత్‌నగర్‌లో బయలుదేరే సమయం 16- 20, బేగంపేట బయలుదేరే సమయం 16- 29, హుసేన్‌సాగర్ జంక్షన్ బయలుదేరు సమయం 16- 33 ఖైరతాబాద్‌లో బయలుదేరే సమయం 16- 38, హైదరాబాద్ చేరేసమయం 16- 42.

ఈరోజునుండే సికింద్రాబాద్ నుండి హైదరాబాద్‌కు నడిచే 490 పటిల్ రద్దుచేయబడుతుంది.

సికింద్రాబాద్.

27-5-58.

ఫ్రెంచి రచయిత ఫ్రాన్సిస్ కార్కో మృతి

ప్యారిస్, మే 27

ఫ్రెంచి నవలా కారుడు, కవి, విమర్శకుడు నగు ఫ్రాన్సిస్ కార్కో నిన్న ప్యారిస్‌లో మరణించాడు.

ఈతడు 1886 లో కార్సికాలోని కావెదోనియాలో జన్మించాడు. గత నాలుగు సంవత్సరాలుగా ఆతడురోగగ్రస్తుడై ఉన్నాడు.

ఇటలీలో జనరల్ ఎన్నికలు

రోమ్, మే 27

ఇటలీలో రెండురోజులపాటు జరిగిన జనరల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినవి. వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమైనది. ఈ తడవ పోలింగ్‌లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని చెప్పబడుచున్నది.



బ్రాంచీలు:-

[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర. [3] డబీర్‌పుర. [4] వరంగల్. [5] విజయవాడ.

కావలెను

ఈ క్రింది స్థలములలో గోలకొండ పత్రికను అమ్ముటకు నమ్మకమైన ఏజెంట్లు కావలెను. పోస్టు ద్వారాగాని రైలు ద్వారాగాని R. T. D. బస్సు ద్వారాగాని పార్సిళ్లు పంపుటకు యేర్పాటుచేయబడును. కోరువారు ఏజెన్సీ నియమములకొరకు వెంటనే వ్రాయగలరు.

1. పర్గి. 2. కొడంగల్. 3. ఇబ్రాహీంపటమ్. 4. సదాశివపేట. 5. జోగిపేట. 6. జహీరాబాద్. 7. నేలకొండపల్లి. 8. కోదాడ. 9. హుజూర్‌నగరు. 10. మిర్యాలగూడ. 11. వైరా. 12. మధిర. 13. డోర్నకల్. 14. మహబూబాబాద్. 15. ఘనపురం. 16. పర్కాల్. 17. హుజూరాబాద్. 18. మానకొండూర్. 19. దేవరకదిర. 20. నారాయణపేట. 21. మఖ్తల్. 22. బోధన్. 23. సిర్పూర్ కాగజ్‌నగర్. 24. నాగర్‌కర్నూల్. 25. అచ్చంపేట. 26. గద్వాల్. 27. కర్నూల్. 28. భాన్స్‌వాడ. 29. ఆర్‌మూర్. 30. జెల్లంపల్లి. 31. మెట్‌పల్లి. 32. మోర్‌తాడ్. 33. వేములవాడ. 34. సిర్‌సిల్లా. 35. పెద్దపల్లి.

గో. ప. మే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న పనులకు రిజిస్టరైన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం	పనిపేరు	కంట్రాక్టు మొత్తం	అగ్రిమెంటు పద్ధతి	బయానా ధనం- టెండరుతోపాటు చలావా ధన రూపంలోమాత్రమే పంపవలసిన డిపాజిట్ 2 1/2 శాతం.
1.	హైకోర్టు భవనాలను వృద్ధిచేయుట-- రెండవ దశ	రు. 4 లక్షలు	పూర్తి కంట్రాక్టు	రు. 10,000 లు

1. 28-6-1958 తేదీ సా. 3.30 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును.
2. 28-6-1958 తేదీన సా. 4-00 గంటలకు దిగువ సంతకం చేసిన అధికారిచే టెండర్లు తెరువబడును.
3. రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్లతో సహా టెండరు ఫారము రు. 21=25 లకు (యిరవై ఒక్క రూపాయలు, యిరువై అయిదు నయాపైసలు) 9-6-1958 నుండి 16-6-58 వరకు యీ రెండు రోజులు సహా, ఆఫీసు పని చేయు రోజులలో పనిచేయు వేళలలో విక్రయించబడును. యీ మొత్తము ఎట్టి పరిస్థితులలోనూ ముదరాయివ్వబడదు.
4. అగ్రిమెంటు బాండ్ సంతకం చేసిన తేదీయే మార్కవుట్ తేదీగా భావించి, నాటినుండి 12 నెలలలోగా మొత్తము పని పూర్తిచేయవలెను.
5. ఆదాయపు పన్ను, అమ్మకపు పన్నుల క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగలవారు మాత్రమే యీపనికి టెండర్లు పంపుటకు అర్హులు.
6. ఈ పని యం. డి. యస్. యస్. అనుసరించి జరుపబడవలెను.

సం. కె. రామస్వామి

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్, సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాదు-దక్కన్. ఆం. ప్ర.

Edited, Printed Published by N. Narotham Reddy M A. for the Golkonda PublicationsLtd atthe GolkondaPatrika Press Hyderabad(A.P)